15వేల మంది విద్యార్థులతో 100 అడుగుల జాతీయ పతాక ఆవిష్కరణ 3

నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

ఎందరో త్యాగాల ఫలితం స్వాతంత్ర్యం
పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి 4

సూర్యాపేట శుక్రవారం 16-08-2024 ఎడిటర్: కామళ్ల కాంతయ్య సంపుటి: 3 సంచిక: 173 పేజీలు: 4 వెల: రూ.1/-

ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా భారత్

- తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారాలి
- ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత్ ఎదగాలి
- ప్రపంచం ఎదుగుదలలో భారత్‌ది ప్రత్యేక పాత్ర
- వికసిత్ భారత్ 2047' నినాదం.. 140 కోట్ల మంది ప్రజల కల
- వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహం
- దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు
- అన్నిరంగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట
- అంతరిక్ష రంగంలో బలమైన శక్తిగా ఎదిగిన భారత్
- మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు
- ఎర్రకోట వేదికగా దేశ ప్రజలకు ప్రధాని మోడీ సందేశం
- వరుసగా 11వ సారి జాతీయ పతాకావిష్కరణ

న్యూఢిల్లీ,ఆగస్ట్15(నిజం చెపుతాం న్యూస్)

భారత్‌ను ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మార్చాలని, తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా భారత్‌ను మార్చాలన్నదే లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు. 2047 నాటికి వికసిత భారత్ మనందరి లక్ష్యమని తెలిపారు. ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత దేశం ఎదగాలని, దేశాభివృద్ధికి పాలనా సంస్కరణలు అవసరమని, అలాగే న్యాయ వ్యవస్థలో సంస్కరణలు అవసరమని ప్రధాని మోడీ ఆకాంక్షించారు. అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ త్వరలో సాకారం కావాలన్నారు. మనం అనుకుంటే 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని, 'వికసిత్ భారత్ 2047' నినాదం.. 140 కోట్ల మంది ప్రజల కలల తీర్మానమని అన్నారు. దళితులు, పీడితులు, ఆదివాసీలు గౌరవంగా బతకాలని, వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహమని, వోకల్ ఫర్ లోకల్ నినాదం ఆర్థిక వ్యవస్థలో మార్పు తెచ్చిందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.. భారీ సంస్కరణలు తెచ్చేందుకు ప్రభుత్వం సంకల్పం తీసుకుందని, దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఉపాధి కల్పనలో గణనీయమైన ప్రగతి సాధించామని, యువతకు నూతన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అన్నిరంగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట వేస్తామని, భారత్ త్వరలోనే ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భావిస్తుందన్నారు. స్వయం సహాయక రంగాలకు ఇప్పటి వరకు రూ.9 లక్షల కోట్ల రుణాలు ఇచ్చామని, కోటి మంది మహిళలను లక్షాధికారులుగా మారుస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. వికసిత్ భారత్ థీమ్ తో హర్ ఘర్ తిరంగా పేరుతో ఘనంగా స్వాతంత్య వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుందామని, దేశం కోసం జీవితాలనే పణంగా పెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారని, భారత ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ప్రాణాలర్పించిన మహనీయులకు దేశం రుణపడి ఉందని, శతాబ్దాల తరబడి దేశం బానిసత్వంలో మగ్గిందని, స్వాతంత్ర్యం కోసం ఆనాడు 40 కోట్ల మంది ప్రజలు పోరాడారని, ఇప్పుడు మన దేశ జనాభా 140 కోట్లకు చేరిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 140 కోట్ల మంది ప్రజల కలలను సాకారం చేయాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని అన్నారు. కొన్నేళ్లుగా విపత్తులు దేశాన్ని ఇబ్బందిపెట్టాయని.. ఈ సందర్భంగా విపత్తు బాధిత కుటుంబాలకు మోదీ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

తెలంగాణకు స్వేచ్ఛ కల్పించాం

- ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం
- ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపాం
- రుణమాఫీతో రైతన్నల్లో ఆనందం కల్పించాం
- త్వరలోనే రైతు భరోసా కూడా చేపడతాం
- అప్పలకుప్పగా చేసిన రాష్ట్రాన్ని సరిదిద్దుతున్నాం
- అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి..మోయలేని భారం కల్పించం
- నెహ్రూ నుంచి రాజీవ్ వరకు అందరూ దేశం కోసం కృషి
- గోల్కొండ కోట వేదికగా సిఎం రేవంత్ స్వాతంత్ర్య సందేశం

హైదరాబాద్,ఆగస్ట్15(నిజం చెపుతాం న్యూస్) తెలంగాణలో గత పదేళ్లలో కోల్పోయిన స్వేచ్ఛను పునరుద్ధరించడంతో పాటు.. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ చిత్తశుద్ధితో పాలన సాగిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆరుగ్యారెంటీల్లో భాగంగా రైతులకు రుణమాఫీ చేశామని, అలాగే రైతుభరోసా కూడా త్వరలోనే అందచేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ సాధించుకొని దశాబ్ద కాలమైనా రాష్ట్ర గీతం లేని పరిస్థితి మొన్నటి వరకు ఉందని సీఎం రేవంత్ అన్నారు. ప్రముఖ ప్రజాకవి అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ...' గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించి ఆ లోటును భర్తీ చేశామని, తద్వారా సాంస్కృతిక పునరుజ్జీవనానికి నాంది పలికామని వ్యాఖ్యానించారు. నేటి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ఎందరో మహనీయుల త్యాగ ఫలం అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. గోల్కొండ కోటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రేవంత్ పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలను సీఎం తిలకించారు. అంతకుముందు పరేగడ్ గ్రౌండ్‌లో అమరులకు నివాళి అర్పించారు.

కాకినాడలో కూతురు ఆద్యతో పవన్ సెల్ఫీ

కాకినాడ,ఆగస్ట్15((నిజం చెపుతాం న్యూస్) స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాకినాడలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఎగురవేశారు. అక్కడకు పవన్‌తోపాటు ఆయన తనయ ఆద్య కూడా వెళ్లారు. ఆమెతో కలిసి పవన్ తీసుకున్న సెల్ఫీ నెట్టింట వైరల్‌గా మారింది. కుమార్తెతో డిప్యూటీ సీఎం సెల్ఫీ తీసుకుంటున్న దృశ్యాలు షేర్ చేస్తూ రేణూ దేశాయ్ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. నాన్నతోపాటు స్వాతంత్ర్య దినోత్సవానికి వెళ్లనా?' అని ఆద్య నన్ను అడిగింది. తండ్రితో సమయాన్ని గడపాలనుకోవడం, ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తుల జీవితం ఎలా ఉంటుందో తను చూడాలనుకోవడం నాకు ఆనందం కలిగించింది. ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం వాళ్ల నాన్న చేసే సేవలను ఆద్య అర్థం చేసుకుంది. ఆయన్ను ప్రశంసించింది' అని రేణూ పేర్కొన్నారు.

రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెడుతున్న ప్రభుత్వం

మాఫీ జరగనందువల్లనే రాహుల్ రాష్ట్రానికి రాలేదు

అప్పుడు కరెంట్ పోతే వార్త..ఇప్పుడు కరెంట్ ఉంటే వార్త

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,ఆగస్ట్15(నిజం చెపుతాం న్యూస్)

కాంగ్రెస్ సర్కార్ రూ.2 లక్షల రైతు రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావు ఆరోపించారు. రుణమాఫీ సంపూర్ణంగా చేయనందుకే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్రానికి రాలేదని విమర్శించారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు నుంచి ఎప్పుడైనా తీర్పు రావొచ్చని తెలిపారు. మైసూర్ బజ్జీలో మైసూర్ ఉండదనేది ఎంత వాస్తవమో, జాబ్ క్యాలెండర్లో జాబ్స్ ఉండయనేది అంతే నిజమని సెటైర్లు వేశారు. ఆగస్టు 15లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ అబద్ధం చెప్పారని మండిపడ్డారు. స్టేషన్ ఘనపూర్‌కి త్వరలోనే ఉప ఎన్నిక వస్తుందని.. అక్కడి నుంచి బీఆర్ఎస్ నేత రాజయ్య గెలుపు ఖాయమని

ధీమా వ్యక్తం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కడియం కావ్య, శ్రీహరిని ప్రజలు త్వరలోనే నిలదీస్తారని హెచ్చరించారు. 'ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావుపై హైకోర్టుకు వెళ్ళాం. మిగతా వారిపై కూడా సుప్రీంకోర్టుకు వెళతాం. అసెంబ్లీ ఎన్నికల్లో 14 స్థానాల్లో స్వల్ప తేడాతో ఓడిపోయాం. నేతలు, కార్యకర్తలు బాధపడాల్సిన పనిలేదు, భయపడాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ అడ్డగోలు హామీలను ప్రజలు నమ్మి మోసపోయారు. సీఎం రేవంత్ రెడ్డి 8 నెలల పాలనలో రాష్ట్రంలో కరెంట్ మాయమైంది. కేసిఆర్ పాలనలో కరెంట్ పోతే వార్త, రేవంత్ పాలనలో కరెంట్ ఉంటే వార్త. ఊసరవెల్లులు పాలన చేస్తే తొండలు, బల్లుల వల్ల కూడా కరెంట్ పోతుంది. నోటిఫికేషన్ ఇవ్వకుండానే 30వేల ఉద్యోగాలు ఎలా ఇచ్చారు. కాంగ్రెస్ నిజస్వరూపం తెలంగాణ యువతకు ఇప్పుడిప్పుడే అర్థం అవుతోంది. జాబ్ క్యాలెండర్ పేరుతో జాబ్‌లెస్ క్యాలెండర్ విడుదల చేశారు. రేవంత్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొట్టి రుణమాఫీ అని బిల్డప్ ఇస్తోంది. ఆగస్టు 15 వచ్చినా రెండు లక్షల రుణమాఫీ కాలేదు. అందుకే రాహుల్ గాంధీ రమ్మన్నా రావడం లేదు. రేవంత్ రెడ్డి తులం బంగారం కాదు తులం ఇనుము కూడా ఇవ్వరు. ఆసరా రూ.4 వేలు పెంచుతాం అని మాట తప్పారు.

స్కిల్స్ యూనివర్సిటీ చైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా

ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్,ఆగస్ట్15(ఆర్ఎన్ఎ):తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్‌పర్సన్‌గా ప్రముఖ పారిశ్రామిక వేత్త, మహీంద్రా గ్రూపు సంస్థల చైర్మన్ ఆనంద్ మహీంద్రా నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆటోమొబైల్, ఏయిరోస్పేస్, డిఫెన్స్, ఎనర్జీ, ఐటీ వంటి ప్రముఖ రంగాల్లో మహీంద్రా గ్రూపు సంస్థలకు ఆయన చైర్మన్‌గా ఉన్నారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో స్కిల్స్ ఇండియా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తూ ఇటీవలే అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందింది. దీని ఏర్పాటు కోసం ఆగస్టు ఒకటో తేదీన రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట బేగరికంచెలో సీఎం రేవంత్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. అలాగే ముఖ్యమంత్రి ఇటీవలి కాలంలోనే ఆనంద్ మహీంద్రాతో సమావేశమై స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు, లక్ష్యాలను వివరించి దానికి ఛైర్ పర్సన్ గా కొనసాగాలను కోరారు. ఈ విషయాన్ని విదేశీ పర్యటనలో న్యూయార్క్ లోని ఎన్నారైలతో భేటీలో భాగంగా.. కొత్త స్కిల్ యూనివర్సిటీ ఛైర్మన్ గా ఉండటానికి ఆనంద్ మహీంద్ర సానుకూలంగా స్పందించారని, కొద్ది రోజుల్లో ఆయన స్కిల్స్ యూనివర్సిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఛైర్ పర్సన్ గా ఆయన పేరును ఖరారు చేస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఏడాది పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొంది.

రాజ్‌భవన్‌లో ఎట్‌హోమ్‌కు సిఎం రేవంత్ హాజరు

స్వయంగా స్వాగతించిన గవర్నర్ జిష్ణుదేవ్

రెండ్రోజుల పర్యటకు ఢిల్లీకి సిఎం రేవంత్

హైదరాబాద్,ఆగస్ట్15నిజం చెపుతాం న్యూస్) పంద్రాగస్ట్‌ను పురస్కరించుకుని రాజ్‌భవన్‌లో గవర్నర్ బిష్ణుదేవ్ తేనీటి విందు ఇచ్చారు. ఎట్‌హోమ్ కార్యక్రమం నిర్వహిచడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు పలువురు హాజరయ్యారు. అలాగే పలువురు అధికారులు, ఇతర నేతలు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా వగర్నర్ దంపతులు స్వయంగా ఆహుతను ఆహ్వానించారు. ఇదిలావుంటే కార్యక్రమానికి విపక్ష బిఆర్ఎ÷- దూరంగా ఉంది. ఇకపోతే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. రెండ్రోజులపాటు పర్యటించి వివిధ కంపెనీలతో భేటీ కానున్నారు. అలాగే రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై అధిష్ఠానం పెద్దలతో మాట్లాడనున్నారు. ఇటీవలే అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన సీఎం మరోసారి ఢిల్లీకి వెళ్లనుండడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండ్రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఆపిల్, ఫాక్స్ కాన్ కంపెనీ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. తెలంగాణలో పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనపై వారితో చర్చించనున్నారు. అలాగే శనివారం రోజున కాంగ్రెస్ హై కమాండ్‌తో భేటీ కానున్నారు. నూతన పీసీసీ చీఫ్, మంత్రి వర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టులపై కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీలతో సీఎం రేవంత్ చర్చించనున్నారు. రాష్ట్ర సచివాలయం ఎదురుగా ఏర్పాటు చేయనున్న రాజీవ్ గాంధీ విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమానికి సోనియా గాంధీని ఆహ్వానించనున్నారు. అలాగే వరంగల్‌లో నిర్వహించే రైతు కృతజ్ఞత సభకు రాహుల్ గాంధీని ఆహ్వానిస్తారు.

తెలుగుదేశం మండల పార్టీ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్,ఆగస్టు15 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్,మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిలువేరు రాజు,మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్,సహాయ కార్యదర్శి తడక కోటేశ్వర్,పాశం రఘుపతి,యాట వెంకటేశం,ముత్యాల పాపిరెడ్డి,కంచర్ల మారయ్య,సిలివేరు గాలయ్య,చెరుకు అశోక్ గౌడ్,బోసి నరసింహ,బోదుల గణేష్,మాధోని రాములు,సంజయ్, తూర్పాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిబాపూలే విద్యాలయం లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విద్యార్థులు చదువుతో పాటు దేశభక్తిని పెంపొందించు కోవాలి

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

అబ్దుల్లా పూర్ మెట్ ఎస్సై బద్యనాయక్

చౌటుప్పల్,ఆగస్టు15 (నిజం చెపుతాం):

విద్యార్థులు చదువుతో పాటు దేశభక్తిని పెంపొందించు కోవాలని అబ్దుల్లాపూర్ మెట్ ఎస్ఐ బద్యనాయక్ అన్నారు.కొత్తగూడెం పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల, కళాశాలలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కుందూరు నారాయణరెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై బద్యనాయక్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఫిజికల్ డైరెక్టర్ గడ్డం రామయ్య ఆధ్వర్యంలో విద్యార్థులచే ఏర్పాటుచేసిన జాతీయ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా అబ్దుల్లాపూర్ మెట్ ఎస్సై బద్యనాయక్ మాట్లాడుతూ... దేశ స్వాతంత్రం కోసం పోరాడి అనేకమంది సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారని అలాంటి వారిని స్మరించుకోవలసిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు.0

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి- ప్రిన్సిపాల్ కుందూరు నారాయణరెడ్డి

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని ప్రిన్సిపాల్ కుందూరు నారాయణరెడ్డి విద్యార్థులకు తెలిపారు.విద్యార్థి దశలోనే భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు.స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన స్వాతంత్ర సమరయోధులను ఈ సందర్భంగా కొనియాడారు.స్వాతంత్ర సమరయోధులు దేశంకోసం చేసిన త్యాగాలను గుర్తుచేశారు.వీరుల త్యాగాల వల్లే ఈనాడు దేశం శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా ఉందని తెలిపారు.వారి త్యాగాల వల్లే ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవాన్ని పండుగలాగా ఘనంగా జరుపుకుంటున్నామని గుర్తుచేశారు.అనంతరం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎస్సై బద్యనాయక్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో కలిసి వారి చేతులమీదుగా బహుమతులను అందజేశారు.పాఠశాల సంగీత ఉపాధ్యాయులు ఊట్కూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులు దేశభక్తి గీతాలను ఆలపించి నృత్య కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏటిపి అనురాగిణి,రవికుమార్, శేఖర్,హేమంత్ కుమార్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

వివేకానంద కోచింగ్ సెంటర్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్,ఆగస్టు15 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండల కేంద్రంలోని వివేకానంద కోచింగ్ సెంటర్ లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కోచింగ్ సెంటర్ డైరెక్టర్ అనుముల శ్రీనివాస్ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి వ్యాపారం కోసం వచ్చిన ఆంగ్లేయులు మన దేశాన్ని,మన దేశ ప్రజలను బానిసల్లాగా చూడడమే కాకుండా మన దేశ సంపదలను కొల్లగొట్టి వారి దేశానికి తరలించుక పోయారని ఇది సహించని అనేకమంది సమరయోధులు పోరాడి తమ ప్రాణాలను త్యాగం చేశారని,వారి ప్రాణ త్యాగాల వలనే మన దేశానికి స్వాతంత్రం వచ్చిందనిగుర్తు చేశారు.స్వాతంత్రం కోసం పోరాటం చేసి ప్రాణాలు త్యాగం చేసిన మహనీయుల జీవిత చరిత్రలను ప్రతి ఒక్క విద్యార్థి తెలుసు కోని వారిని స్మరించుకునే రోజే ఈ స్వాతంత్ర దినోత్సవం అన్నారు.వివేకానంద కోచింగ్ సెంటర్ లోని విద్యార్థినీ విద్యార్థులు మంచిగా చదువుకొని ర్యాంకులు తెచ్చుకొని గురుకులాల్లో సీట్లు సంపాదించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి దేశానికి,రాష్ట్రానికి సేవ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చింతల నాగయ్య,వి. మంజుల,బి.రమ్య పబ్బు సిద్ధార్థ,టి.మానస,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్,ఆగస్టు15 (నిజంచెపుతాం):

78వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని చౌటుప్పల్ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి,బిఆర్ టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ,పిఎసిఎస్ డైరెక్టర్లు దుబ్బాక శశిధర్ రెడ్డి,దొడ్డి శ్రీశైలం కురుమ,మాజీ సర్పంచ్ చిన్నం మల్లేష్ కురుమ,సీనియర్ నాయకులు సుర్కంటి రాంరెడ్డి,బోరం ప్రకాష్ రెడ్డి,బాతరాజు యాదయ్య,నీల శేఖర్ నాగరాజు,గంజి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్,ఆగస్టు15 (నిజంచెపుతాం):

మండల కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో వి.శేఖర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలోవివిధ పార్టీల నాయకులు పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,మాజీ జెడ్పిటిసిలు పెద్దింటి బుచ్చిరెడ్డి,చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ ఉప్పు భద్రయ్య,మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి మరియు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవ కమిటీ ఎన్నిక

సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 15 (నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లో గల హనుమాన్ యూత్ అసోసియేషన్ (రి.నెం. 712/08)సర్వ సభ్యుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గణేష్ ఉత్సవ కమిటీ (2024) ని ఎన్నుకున్నారు.ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా వీరమళ్ళ అరుణ్ కుమార్ గౌడ్,ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఉత్సవ కమిటీ సభ్యులుగా ఆవుల రాజు యాదవ్,చింతల గణేష్ గౌడ్,బద్దుల మల్లేష్ యాదవ్ , మాదగోని లక్ష్మణ్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో హనుమాన్ యూత్ అధ్యక్షులు పల్లె ఆనంద్ గౌడ్,ప్రధాన కార్యదర్శి రాపర్తి ప్రదీప్ గౌడ్,గౌరవ సభ్యులు పల్లె సురేష్,మద్ది అశోక్ యాదవ్,బొమ్మని రఘు, వీరమళ్ళ వెంకటేష్,దూసరి శ్రీశైలం,జనగాం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

రాజాపేట,ఆగష్టు15(నిజం చెపుతాం)

మండలంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు,రాజకీయ పార్టీ కార్యాలయల్లో,ప్రైవేట్ సంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ దామోదర్, ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి డిపిఓ సునంద, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ఉపేందర్ యాదవ్, పాలకేంద్రం వద్ద సంధిలా భాస్కర్ గౌడ్, రజక వాడలో సట్టు తిరుమలేష్,మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బెజుగం రాజేశ్వర్, అంబేద్కర్ విగ్రహం వద్ద కూతురు లింగం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల పరిషత్, రెవిన్యూ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

చింతపల్లి ఆగస్టు 15 నిజం చెపుతాం.

చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడ్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి మురళీమోహన్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జండా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్,తాజా మాజీ ఎంపిటిసి కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్,మాజీ సర్పంచ్ కుర్మేటి బజారు,గౌని జంగయ్య,మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం,ఉప సర్పంచ్ పెంటమల జంగయ్య,అండేకర్ అశోక్,బుర్రి కృష్ణయ్య,కుర్మేటి రామకృష్ణ,చిలివేరు జంగయ్య,నాదిరి శ్రీశైలం,అయోధ్య,రాములు,బుర్రి యాదయ్య,ముద్దం శేఖర్,పోలమోని శేఖర్,ఏకుల జంగయ్య,విబికే కుర్మేటి చైతన్య,సైదమ్మ,యాదమ్మ,అరుణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కామ్రేడ్ రాగిరెడ్డి విరారెడ్డి గారి 43వ వర్ధంతి సభ

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 15 (నిజం చెపుతాం)

రాయినిపాలెం గ్రామంలో అమరవీరుడు కామ్రేడ్ రాగిరెడ్డి విరారెడ్డి గారి 43వ వర్ధంతి సందర్భంగా ఒక ప్రత్యేక సభ నిర్వహించబడింది. ఈ సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మరియు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగన్న గారు, సిపిఎం రాష్ట్ర (ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ టీం) సభ్యులు దబ్బికార్ మల్లేషన్న గారు ప్రసంగించారు.సభలో వారు మాట్లాడిన సందర్భంలో, కామ్రేడ్ రాగిరెడ్డి విరారెడ్డి గారి జీవిత కథను, ప్రజల కోసం చేసిన త్యాగాలను, నిస్వార్థ సాయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాగిరెడ్డి గారి స్ఫూర్తితో తమ పార్టీ ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందని, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషిని కొనియాడారు.ఇతర నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, రాగిరెడ్డి గారి ఆత్మస్ఫూర్తికి నివాళి అర్పించారు. ఈ సభలో ఉన్న స్ఫూర్తి భవిష్యత్తులో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రేరణగా నిలుస్తుందని వారు తెలిపారు.ఈ సభలో పాల్గొన్న ప్రజలు, కార్యకర్తలు రాగిరెడ్డి గారి స్ఫూర్తిని స్మరించి, తమ కర్తవ్యాల పట్ల మరింత నిబద్ధతతో ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు.

నిర్మాణ రంగంలోని కార్మికులు సురక్షితంగా పనిచేయాలి

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 15(నిజం చెపుతాం). బంగూర్ సిమెంట్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం...

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా బంగూర్ సిమెంట్స్ (శ్రీ సిమెంట్ లిమిటెడ్)ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య పరీక్ష శిబిరం నిర్వహించారు. పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో 200 మంది మేస్త్రీలకు, నిర్మాణరంగ కార్మికులకు వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సేల్స్ మేనేజర్ చింతల శివగోపాల్ మాట్లాడుతూ 1979లో బేణు గోపాల్ బంగూర్ సిమెంటు పరిశ్రమను ప్రారంభించి వేలాదిమంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు. పల్నాడు జిల్లా దాచేపల్లిలో నూతన టెక్నాలజీ వినియోగించి సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు చేశారన్నారు. జంగు రోదక్, రస్ట్ ప్రూఫ్ వంటి అధునాతన నాణ్యత పరిమాణాలతో బంగూర్ సిమెంట్ రూపొందిస్తున్నామన్నారు.

ఇల్లు పరిశ్రమల నిర్మాణాలకు ఎంతో అనువుగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఇంజనీర్లు అవినాష్,వెంకటేష్ డీలర్లు శ్రీనివాస్ షఫీ పాండు రమణ శేఖర్ సురేష్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

యాదగిరిగుట్ట ఆగస్టు 15 (నిజం చెపుతాం)

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కొండపైన దేవస్థానం ఆధ్వర్యంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మొదటగా జెండా వద్ద ప్రత్యేక పూజలను ఆలయ ఈవో భాస్కరరావు చేపట్టారు.అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.ఆలయ ఉద్యోగులు, సిబ్బంది సామూహికంగా జాతీయ గీతాలాపన చేశారు అనంతరం పలువురిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నకిరేకల్ 78వ గణతంత్ర దినోత్సవ వేడుక

ఆగస్ట్ 15 నకిరేకల్ (నిజం చెప్తాం) నకిరేకల్ పట్టణంలో క్రమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మెడికల్ అసోసియేషన్ తరపున 78వ స్వాతంత్రవ దినాన్ని పురస్కరించుకొని అసోసియేషన్ అధ్యక్షులు మిరియాల కనకయ్య జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులను వారి కృషిని స్మరించుకుంటూ వారి ఆశయాలను నిలబెట్టుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మిరియాల కనకయ్య తో పాటు ఉపాధ్యక్షుడు చిలుకూరి విశ్వనాథం సెక్రెటరీ కోట సతీష్ కుమార్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ యానాల రజినీకాంత్ రెడ్డి కోశాధికారి మిరియాల రమేష్ విజయ్ నరసింహ రామాంజనేయులు మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన చైర్మన్-వెన్ రెడ్డి రాజు

చౌటుప్పల్,ఆగష్టు15(నిజంచెపుతాం):
చౌటుప్పల పట్టణ కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు జాతీయ పకతాకాన్ని ఆవిష్కరించారు.
అనంతరం గాంధీ పార్క్ లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.పలు వార్డులలో తిరిగి జాతీయ పతాక ఆవిష్కరణలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర నాయక్,వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, కౌన్సిలర్లు ఎండీ బాబా షరీఫ్,కొరగొని లింగస్వామి,అంతటి విజయ బాలరాజు,ఆలె నాగరాజు,కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యాడ సైదులు,దండ హిమబిందు అరుణ్,బొడిగె అరుణ బాలకృష్ణ,పోలోజు శ్రీధర్ బాబు,తాడూరి శిరీష పరమేష్,సంధగల్ల విజయ సతీష్,ఉబ్బు వరమ్మ వెంకటయ్య, గోపగొని లక్ష్మణ్, కామిశెట్టి శైలజ భాస్కర్ మరియు సింగల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి,మాజి జెడ్పిటిసి పెద్దిరెడ్డి బుచ్చిరెడ్డి,వెన్ రెడ్డి సంధ్య,సుర్వి నరసింహ గౌడ్,మొగుదాల రమేష్ గౌడ్,బొబ్బిళ్ల మురళీ, దుబ్బాక శశిధర్ రెడ్డి, మంచి కంటి భాస్కర్ గుప్తా,ముత్యాల ప్రభాకర్ రెడ్డి,ఢిల్లీ మాధవరెడ్డి, మున్సిపల్ అధికారులు అనధికారులు,ప్రజా ప్రతినిధులు,పట్టణ పుర ప్రముఖులు,వివిధ పార్టీల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో పతాక ఆవిష్కరణ

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 15(నిజం చెపుతాం). మిర్యాలగూడ టౌన్ రెడ్డి కాలనీ నందు గల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో 78వ స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యన్ని అమరవీరుల త్యాగాన్ని ఆదర్భంగా తీసుకొని యువత ముందుకు వెళ్లాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావటానికి ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని వారి సేవలను కొనియాడారు..కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, మాజీ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, ఉద్యమ నాయకులు అన్న బీమోజు నాగార్జున చారి, మాజీ జెడ్పీ కో-ఆప్షన్ మెంబర్ ఎండి. మోషీన్ అలీ, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, కరీం, %దీ=ూ% పార్టీ మండల అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్ ఖాన్, కౌన్సిలర్లు రమావత్ కమిలి బీమ్ల నాయక్, తిరుమలగిరి స్వర్ణలత వజ్రం, బల్లెం దేవకమ్మ అయోధ్య, మాజీ కౌన్సిలర్ ఎండి. మాజీద్, పశ్యా శ్రీనివాస రెడ్డి, గుడిసె జానకమ్మ దుర్గాప్రసాద్, మాజీ జెడ్పీటీసీ కుర్రా సేవ్య నాయక్, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి ఎండి. షోయబ్, పట్టణ మహిళా అధ్యక్ష కార్యదర్శులు పెండ్యాల పద్మ, కోదాటి రమా, పట్టణ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ లు బారెడ్డి అశోక్ రెడ్డి, మలావత్ రవీందర్ నాయక్ నాయకులు కట్టా మల్లేష్ గౌడ్, జీడీఆర్ జానీ, పందిరి వేణు, ధీరావత్ రవి నాయక్, సక్రూ నాయక్, డైమండ్ చిన్నా, వాజీద్, మాజీ ఎంపీటీసీ కుర్ర కాంతి కృష్ణకాంత్, నల్లగంతుల నాగభూషణం, జక్క నాగేశ్వర రావు, బూర సైదులు, మౌజం అలీ, పునాటి లక్ష్మీనారాయణ, కోల రామస్వామి, నందకిశోర్, కనకయ్య, మన్నెం శ్రీనివాస రెడ్డి, కునాల గోపాల్ కృష్ణ, జానకి రెడ్డి, నేరెళ్ళ శివ, రవి నాయక్, రెడబోతు సంతోష్ రెడ్డి, చిన్నప్పు, గౌరు శ్రీనివాస్, ధనావత్ వెంకటేశ్వర్లు, ఎండి. ఇమ్రాన్, రమావత్ వినోద్, ఫయాజ్, గౌస్, సుధీర్ కుమార్, స్వర్ణలత, మస్తాన్, దోనేటి సైదులు, ఈశ్వర్ చారి, రమావత్ చంటి, ఖాజా, శ్రీను, హరిబాబు, రాము, యేసు, అశోక్, నాగులు, సాంబశివ రావు, రాజబోయిన గోపి, నాగరాజు, ఏడుకొండలు, ఎస్టీ, రాజకుమార్, పట్టాభి, గాయస్, అంజి తదితరులు ఉన్నారు..

యాద్గార్ పల్లిలో పతాక ఆవిష్కరణ

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 15 (నిజం చెపుతాం)
మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలో 78వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బంటు విజయ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి వెంకటమ్మ, కనేకంటి శీను, కారంపూడి రవి, యాద్గారిపల్లి జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ హెడ్మాస్టర్, పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాతీయోద్యమ నాయకుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మిర్యాలగూడలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు - 100 అడుగుల జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ప్రముఖులు

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 15 (నిజం చెపుతాం)
78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మిర్యాలగూడలోని ఎన్ ఎస్ పి క్యాంప్ గ్రౌండ్లో ఘనంగా 100 అడుగుల జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ గారు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి అన్న , బాలన్న , దేశి రెడ్డి శేఖర్ రెడ్డి గారు, గంధం రామకృష్ణ , నర్సిరెడ్డి , శ్రీను అన్న దామరచర్ల సీనియర్ నాయకులు కొర్ర నాగు నాయక్ , పట్టణ నాయకులు అడోతు అశోక్ నాయక్ , యువ లీడర్ నాగు నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో హాజరై వేడుకల్ని మరింత వైభవంగా మార్చారు.ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమం దేశభక్తిని చాటిచెప్పే విధంగా నిలిచింది. సమస్త నాయకులు ఈ సందర్భంలో దేశాభివృద్ధికి తమ వంతు కృషిని అందిస్తామని పునరుద్ఘాటించారు.

భగ్యగోపాసముద్రం తండలో పతాకావిష్కరణ

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 15(నిజం చెపుతాం). మిర్యాలగూడ మండలం భగ్యగోపాసముద్రం తండ గ్రామపంచాయతీలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ సర్పంచ్ ధనావత్ శంకర్ నాయక్ కాంగ్రెస్ నాయకులు ధనావత్ హర్యా నాయక్ అజ్మీరా బాలు నాయక్ ధనావత్ చిన్య నాయక్ ధనావత్ రాము నాయక్ సెక్రెటరీ వినయ్ అంగన్వాడీ ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

వెంకట్ రెడ్డి ఆంజనేయులు ను పరామర్శించిన ప్రముఖులు

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 15(నిజం చెపుతాం). ఉదయం ఇందిరమ్మ కాలనీ వాసులు నేర్మటి వెంకటరెడ్డి, కొట్ట ఆంజనేయులు గారికి బైపాస్ చౌరస్తా వద్ద ఆక్సిడెంట్ కాగా ఆవిషయం తెలిసిన వెంటనే ఆసుపత్రి కి వచ్చి పరామర్శించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి గారు, కిసాన్ సెల్ అధ్యక్షులు ముద్దిరెడ్డి నర్సిరెడ్డి గారు, అదోత్ అశోక్ గారు, కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నందు జండా ఆవిష్కరణ

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 15(నిజం చెపుతాం). 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ నందు జాతీయ జెండా ఆవిష్కరించిన లిడిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ మెంబర్ చిరుమర్రి కృష్ణయ్య గారు రాష్ట్ర నాయకులు ధీరవత్ స్కైలాబ్ నాయక్, మైబెల్లి,,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి నూకల వేణుగోపాల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిలా శ్రీనివాస్,తమ్మడబోయిన అర్జున్,డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సలీం ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు అరిఫ్,కౌన్సిలర్స్ కొమ్ము శ్రీనివాస్ , గంధం రామకృష్ణ,శేఖర్ రెడ్డి, గుంజ శ్రీనివాస్, అబ్దుల్లా,మండల అధ్యక్షుడు కాకునూరి బసవయ్య గౌడ్, మేడ సురేందర్ రెడ్డి ,ఆవుల బకారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్ స్కూల్లో పతాక ఆవిష్కరణ

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 15 (నిజం చెపుతాం) -యువత చేతుల్లోనే దేశ భవిష్యత్లి
-స్వతంత్ర్య ఫలాలు అందరికీ దక్కాలి
-లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో ఘనంగా
78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు : హమీద్ షేక్
యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయవాది, హ్యూమన్ రైట్స్ డిఫెండర్, ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్ అభిప్రాయపడ్డారు. మిర్యాలగూడ పట్టణంలో హౌసింగ్ బోర్డు కాలనీలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ కె.కె. జయరాజన్ తో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించిన అనంతరం హమీద్ షేక్ మాట్లాడారు. ఎందరో ప్రాణత్యాగాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర్య ఫలాలు అందరికీ దక్కాలని అభిలషించారు. జాతిపిత గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం నిర్మాణం పాలకులు కృషి చేయాలని కోరారు. అహింసా, శాంతి, సంఘీభావం, సోదరభావం వంటి గొప్ప ఆదర్శాలకు పునః ప్రతిష్ట దినంగా స్వాతంత్ర్య దినోత్సవం రోజున స్ఫూర్తి నింపుదామని పిలుపునిచ్చారు. అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు.78 ఏండ్లలో పలు రంగాల్లో అభ్యున్నతి సాధించామని అన్నారు.వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో పురోగతి సాధించామని అన్నారు. యువశక్తి తమ సత్తాను చాటాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. దేశ భవిష్యత్ ను మార్చగలిగే శక్తి యువతలో దాగి ఉందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు,త్యాగధనులు అమరులయ్యారని అన్నారు. వారి కృషి ఫలితంగా మనమంతా స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్నామని అన్నారు. అమరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. దీంతో పాటు ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలని హమీద్ షేక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె. కె. రాజన్, జిన్సీ, హెడ్ మాస్టర్ సుజేష్, రవి కుమార్, రాధిక, లలిత, దుర్గా భవాని, ఆఫ్రీన్, తదితరులు పాల్గొన్నారు.

గడ్డం వివేక్ వెంకటస్వామి కుందూరు రఘువీర్ రెడ్డి లకు సన్మానం -తాళ్లపల్లి రవి

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 15(నిజం చెపుతాం).
మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గారు 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్లో 100 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అంబేద్కర్ వారసుడు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి గారిని నల్లగొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి గారు, జాతీయ మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ గారు, జాతీయ కార్యదర్శి కోడి రెక్క శౌరి గారు, బెజ్జం సాయి గారు, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ నాగటి జోసెఫ్ మౌర్య గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొప్పని నగేష్ గారు, మాల మహానాడు రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి నరేష్ గారు, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం జార్జి రవి గారు, సూర్యాపేట జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ వనపట్ల శోభ గారు, వెంకన్న, శోభ, దివ్య తదితరులు పాల్గొన్నారులి

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ పతాక ఆవిష్కరణ

వలిగొండ ఆగస్టు 15 (నిజం చెపుతాం)
మండలంలోని వెల్వర్తి గ్రామంలో 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గ్రామశాఖ అధ్యక్షుడు ఉక్కుర్తి స్వామి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయోద్యమ నాయకుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బైరు సైదులు, పిట్టల గణేష్, చెవ్వ రాజు, చెవ్వ నాగరాజు, మల్లం ఉపేందర్, ప్రభాకర్, బూడిద రమేష్, మాజీ సర్పంచులు బత్తేపు అంజయ్య, మల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఎడవల్లి సత్తెమ్మ యాదగిరి, కల్కూరి చంద్రయ్య, రామకృష్ణ, ఎడవల్లి మల్లేశం, సీనియర్ నాయకులు ఈదయ్య, చంద్రయ్య, బిక్షం, మైసయ్య, శ్రీను, జహంగీర్, నరేందర్, జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ హెడ్మాస్టర్, పాఠశాల సిబ్బంది, శ్రీ విద్యానికేతన్ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

15వేల మంది విద్యార్థులతో 100 అడుగుల జాతీయ పతాక ఆవిష్కరణ

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 15 (నిజం చెపుతాం)
మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ ఎస్ పి క్యాంప్ గ్రౌండ్ నందు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ ఆర్లి ఆధ్వర్యంలో దాదాపు 15వేల మంది విద్యార్థులతో కలిసి వంద అడుగుల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి , చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి జాతీయ పతాక రూపకల్పి పింగళి వెంకయ్య మనువడు పింగళి నరసింహలి డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు... నూతనంగా ఏర్పాటు చేసిన 100 అడుగుల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు..అనంతరం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ మాట్లాడుతూ నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న నూతన స్వచ్ఛంధ కార్యక్రమం రైతన్నకు విద్యా నేతం కార్యక్రమాన్ని ప్రకటించారు ... ఈ కార్యక్రమం ద్వారా మనకోసం రైతన్న తన జీవితాన్ని, తన కుటుంబాన్ని, తన భూమిని పండించే ప్రతి క్షణంలో తాను సవాళ్లను ఎదుర్కొంటూ జీవించటం తప్ప మరొకే మార్గం లేదు. దేశానికి ఆహారం అందించే రైతన్న తన కడుపు నింపుకొనే పరిస్థితి ఉండడం లేదు, మన రైతులు, తమకు అవసరమైన డబ్బుల్ని ని కూడా అందుకోవడం కష్టమైపోతున్న పరిస్థితిలో ఉంటారు.
నా పదవి కాలం పూర్తయ్యే సరికి ప్రతీ సామాన్యుడికి మెరుగైన ఉచిత వైద్య సేవలు అందేలా ప్రభుత్వ హాస్పిటల్ నీ తీర్చిదిద్దాలని అని నిర్ణయించుకున్నాము.. ధానికోసమే నెలలో ఒకటి నుంచి రెండు సార్లు సంధార్శించడం జరుగుతుంధి . ప్రతీ పేద, మధ్య తరగతి పిల్లవాడికి మెరుగైన విద్యని అందించేలా, విధ్యార్థులకు మౌలిక సాధుపాయలు అంధించేలా ప్రభుత్వ పాఠశాలలో , కళాశాలలో ఆకస్మిక సంధర్శనలు నిర్వహించడం జరుగుతుంధి . మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రతీ ఎకరాకు సాగునీటి అందించి ప్రతీ రైతు రాజులా తిరగాలి.. ప్రతీ గింజకు గిట్టుబాటు ధర అందించాలి అని కంకణం కట్టుకున్నాము..మన మిర్యాలగూడ పారిశ్రామికంగా అభివృద్ధిచెంది, ఎన్నో వేల కుటుంబాలకు ఉపాధికల్పిస్తున్నాయి.. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు, లారి అసోసియేషన్ వారు, ఐఎంఏ మిర్యాలగూడ, ఐసిడిఎస్ వారు, మున్సిపల్ వర్కర్స్, అన్ని ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు, టి ఆర్ ఎస్ ఎం ఏ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం మరియు టి ఆర్ ఎస్ ఎం ఏ అన్ని సంఘాలు, అన్ని కుల సంఘాల నాయకులు,విద్యావంతులు , స్వాతంత్ర్య సమరయోధులు, రిటైర్డ్ ఉద్యోగస్తులు.. కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

తుంగతుర్తి లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

జై జవాన్ జై కిసాన్ నినా దాలతో విద్యార్థుల ర్యాలీలు

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 15 నిజం చెపుతాం

దేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో జాతీయ జెండాలను ఎగురవేసి పంద్రాగస్టు వేడుకలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో జడ్జి ఫర్హీన్ కౌసర్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కంట్లమయ్య, ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషలాఫీసర్ జగ్గు నాయక్, పోలీస్ స్టేషన్ లో సీఐ శ్రీను నాయక్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో బాలకృష్ణ, ప్రభుత్వ వైద్య కళాశాలలో డాక్టర్ నిర్మల్ కుమార్, విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి లింగయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి. ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్. కవిత సబ్ ట్రెజరీ ఆఫీస్ కార్యాలయంలో విద్యాసాగర్, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ శ్రీజ, రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో డీసీసీబీ ఉమ్మడి జిల్లా డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, గ్రంథాలయంలో లైబ్రేరియన్ రంగారావు, ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీవో కృష్ణ, వెలుగు కార్యాలయంలో ఏపీఎం నరసయ్య, పశు వైద్యశాలలో డాక్టర్ రవి కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య, బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గాజుల మహేందర్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు తాటికొండ సీతయ్య, సిపిఎం పార్టీ కార్యాలయంలో కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఓరుగంటి శ్రీనివాస్, విద వివిధ సంఘాల అధ్యక్షులు జాతీయ జెండాను ఎగరవేయగా, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మైనార్టీ, కస్తూరిబా గాంధీ, గిరిజన బాలికల పాఠశాలలో, బీసీ గురుకుల పాఠశాలలో, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్స్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు...

కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

సూర్యాపేట్ ఆగస్టు 15 నిజం చెబుతా%శీ% న్యూస్ లి

సూర్యాపేట జిల్లా కేంద్రం లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా సూర్యాపేట టౌన్ ఎస్ఐ లోకేష్ కుమార్ పతాకా విష్కరణ చేసి విద్యార్థులను ఉద్దేశించి స్వాతంత్ర దినోత్సవ వేడుకల గొప్పతనం గురించి, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను విద్యార్థులు శ్రద్ధతో వినాలని, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యసాధన కోసం చేయాలని, విద్యార్థులకు కొన్ని మంచి మాటలు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ బి రవి ప్రకాష్,%ూూ% టి క్రాంతి కుమార్,ఉపాధ్యాయ, ఉపాధ్యాయనీలు, విద్యార్థులు పాల్గొన్నారులి

విద్యార్థులకు కెనరా విద్యా జ్యోతి స్కాలర్‌షిప్‌ల పంపిణీ

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 15 నిజం చెపుతాం

78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మండల పరిధిలోని వెంపటి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రతిభ గల విద్యార్థులకు కెనరా విద్యా జ్యోతి పథకం కింద కెనరా బ్యాంక్ మేనేజర్ వెంగల్ రావు చేతుల మీదుగా గురువారం స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ...కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్షిప్ లు అందజేయున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద, ప్రతి గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న 5 నుంచి 10వ తరగతి విద్యార్థులకు తరగతిని బట్టి స్కాలర్‌షిప్ మొత్తం ?3000 నుండి ?5,000 వరకు ఉంటుందన్నారు. ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అబ్బ గాని పద్మ సత్యనారాయణ గౌడ్, కెనరా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ పవన్ కుమార్, ఆఫీసర్ అశోక్ గోపి, గ్రామస్తులు బండారు రామచంద్రయ్య, భాషబోయిన వెంకన్న, ఉండగానే అంజయ్య పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ.

నేరేడుచర్ల 15(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా ఎగరవేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ విజయలక్ష్మి కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి మార్కెట్ కమిటీ కార్యదర్శి సన్నీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పోలిశెట్టి వినయ్ శీనునాయక్ మార్కెట్ సూపర్వైజర్ మహమ్మద్ సమీర్ మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎందరో త్యాగాల ఫలితం స్వాతంత్ర్యం

స్వాతంత్ర్య ఫలితాలు అందరికి అందాలి

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సూర్యాపేట ఆగస్టు 15 నిజం చెపుతా%శీ% న్యూస్

సూర్యాపేట జిల్లా ప్రజల జీవితాలలో వెలుగు నింపటమే నా లక్ష్యం

రాష్ట్రంలోనే జిల్లాను అభివృద్ధి లో అగ్రగామిగా నిలుపుతా రాష్ట్ర నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహారం %ఉ% పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిఎందరో మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం అని, స్వాతంత్ర్య ఫలితాలు అందరికి పంచాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పోలీస్ పరియడ్ గ్రౌండ్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో జిల్లా కలేక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్ పి సన్ ప్రిత్ సింగ్ తో కలిసి పాల్గొన్నారు. జాతీయ పతకాని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆవిష్కరించి, వందనాన్ని స్వీకరించి, జాతీయ గీతాన్ని, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. తదుపరి పోలీస్ శాఖ వారిచే ఏర్పాటు చేసిన ఓపెన్ టాప్ వాహనం లో జిల్లా కలెక్టర్, ఎస్ పి లతో కలిసి సంప్రదాయ సిద్ద పోలీస్ కవాతు స్వీకరించారు. తదుపరి మంత్రి మాట్లాడుతూ

ప్రియమైన జిల్లా ప్రజలకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ఉద్యమకారులకు, జిల్లా న్యాయ మూర్తులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, పాత్రికేయులకు, కర్షిక, కార్మిక, విద్యార్థిని, విద్యార్థులకు, తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు 78 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్ పి నాగశ్వరరావు,ఆర్ డి ఓ వేణు మాధవ్,జడ్పీ సి ఈ ఓ అప్పారావు, డి పి ఓ యాదగిరి, డి డబ్ల్యూ ఓ నరసింహ రావు, డి టి డి ఓ శంకర్, డి ఈ ఓ ఆశోక్, ఉద్యోగులు, సిబ్బంది,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

బిజెపి కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసిన.

హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీలత రెడ్డి.

నేరేడుచర్ల 15(నిజం చెపుతాం న్యూస్):

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హుజూర్నగర్ నియోజకవర్గం నేరేడుచర్లపట్టణబిజెపిపార్టీకార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి, గౌరవ వందనం చేసిన బీజేపీ రాష్ట్ర నాయకురాలు, నియోజకవర్గ ఇన్చార్జ్ చల్ల శ్రీలతరెడ్డి. అనంతరం శ్రీలతరెడ్డి మాట్లాడుతూ వందల సంవత్సరాలుగా లక్షలాదిమంది భారతమాత ముద్దుబిడ్డలు నా దేశానికి స్వేచ్ఛ కావాలని స్వతంత్రం రావాలని పరాయి పాలకుల పీడ పోవాలని ఎంతోమంది అమరులయ్యారు

ఈ దేశం ప్రపంచంలోనే ప్రజాస్వామిక విలువలతో స్ఫూర్తితో ప్రపంచ దేశాలకు ఆదర్శవంతంగా నిలుస్తున్న దేశం భారతదేశం అన్నారు78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో మనందరం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వతంత్రం ఆనాటి అమరవీరుల త్యాగాల ఫలితమని జ్ఞాపకం చేసుకోవాలని అన్నారు. ఇట్టి స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో నేరేడుచర్ల పట్టణ, మండల అధ్యక్షులు సంకలమద్ధి సత్యనారాయణరెడ్డి, పార్థబోయిన విజయ్ కుమార్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి కొణతం నాగిరెడ్డి, రాముర్తి, పట్టణ కిశాన్ మోర్చ అధ్యక్షుడు తాళ్ల నరేందర్ రెడ్డి, ఎస్టి మోర్చా నాయకులు రామావత్ నరి నాయక్, బీజేపీ నాయకులు శంకర్ రెడ్డి, కాల%శీ% నాగయ్య, కాలువ సైదులు, అంబటి నాగేశ్వరరావు, సమ్మెట నాగరాజు, కడియం సతీష్, నాగిరెడ్డి, వెన్నం సురేష్, తదితరులు పాల్గొన్నారు...

ఐరన్ హార్డ్‌వేర్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

సూర్యాపేట్ ఆగస్టు 15 నిజం చెపుతా%శీ% న్యూస్

ది సిమెంట్ ఐరన్ హార్డ్‌వేర్ పెయింట్ ప్లైవుడ్ డెకోలం అండ్ శానిటరీ మర్చంట్స్ అసోసియేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో 78 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సూర్యాపేట కొత్త బస్టాండు సమీపంలో నిర్వహించిన వేడుకలలో అసోసియేషన్ అధ్యక్షులు సంకినేని గోపాలరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా అయిన తరువాత ఐరన్ అండ్ హార్డ్‌వేర్ వ్యాపారం పెరిగిందని అన్నారు. వ్యాపారుల సమస్యల పరిష్కారం కోసం అందరూ సంఘటితమై పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శులు తల్లాడ వెంకటేశ్వర్లు, సోమ దయాకర్ , కోశాధికారి నల్లపాటి శ్రీకాంత్, పర్వతం మదనాచారి, శ్రీ రామదాసు వెంకటాచారి, కందిబండ శ్రీనివాస్, వీర్లపాటి శ్రీనివాస్, పూర్ణ, ఫిరోజ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఉద్యోగ అవార్డు ప్రశంస పత్రాన్నిఅందుకున్న వైద్యాధికారి నాగిని , ఫార్మా టిస్ట్రిక్ట్ హేమలత.

సూర్యాపేట జిల్లానేరేడు చర్ల 15(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి నాగినికి ఫార్మా టెస్ట్ హేమలత గకి ఉత్తమ అవార్డులు ఎంపిక చేయడం జరిగింది. ఈరోజు వారు జిల్లా కలెక్టర్ చేతుల తేజస్ నందా లాల్ మీదుగా అవార్డు అందుకుంటున్న78వ స్వాతంత్రదినోత్సవ సందర్భం గా జిల్లా కేంద్రం లో జరిగిన కార్యక్రమం లో జిల్లా లో అత్యధికం గా సాధారణ ప్రసవాలు చేసినందుకు గాను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ చేతులమీదుగా ఉత్తమ వైద్య అధికారి గా ప్రశంసా పత్రాన్ని అందుకున్న డా. పున్న నాగిని ఫార్మా టెస్ట్ హేమలత సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ సూర్యాపేట జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం ప్రత్యేక అభినందనలు తెలిపారు.

పెన్ పహాడ్ తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 15 నిజం చెపుతాం:

పెన్ పహాడ్ తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా జెండా పండుగ జరుపుకున్నారు 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసిన తాసిల్దార్ ధారావత్ లాలు నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే స్వతంత్ర దినోత్సవం అని, వందల సంవత్సరాల బానిస సంకెళ్ల నుండి విడిపడి 77 సంవత్సరాల కిందట స్వతంత్ర పతాకను ఎగరేసిన మన పూర్వీకుల ఘనతను స్మరించుకోవడం నేడు మనందరి కర్తవ్యం మూడు రంగుల జెండా మన అస్తిత్వానికి ప్రతీక అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రాద, ఆర్ ఐ అజీజ్ నిషా, ధరణి సలీం, సర్వేర్ భాస్కర్ , టైపిస్టు తండ శివ, జూనియర్ అసిస్టెంట్లు పుష్ప, నజీర ,అజీర్, సునీత, రికార్డు అసిస్టెంట్ సైదులు, సైదమ్మ ,సైదులు, సైదులు, అటెండర్లు యేసు, కురవయ్య, శేఖర్, పిచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ ప్రత్యేక వార్డుల పంట...

కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్ కి. శానిటేషన్ ఆపరేటర్ ఎస్. కే.జానీ కి .

నేరేడు చర్ల 15(నిజం చెపుతాం న్యూస్):

78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందాల చేతుల మీదుగా అవార్డు ప్రశంస పత్రాన్నిఅందుకున్న మున్సిపల్ కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్ శానిటేషన్ ఆపరేటర్ ఎస్ కే జానీ ప్రత్యేక వార్డుల ప్రశంస పత్రాన్ని అందించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ ప్రత్యేక వార్డులు అందుకున్న శ్రీకాంత్ మాట్లాడుతూ కంప్యూటర్ ఆపరేటివ్ గా నాకు అవార్డు రావడం నేరేడుచర్ల మున్సిపాలిటీ గర్వకారణంగా ఉందని ప్రత్యేకంగా తెలిపారు నాకు ఈ అవార్డు రావడం నేరేడుచర్ల మున్సిపాలిటీ అభివృద్ధి పనులలో ప్రత్యేకంగా శ్రద్ధ వహించి అన్ని రకాల వారికి ప్రజలందరికీ సేవ చేయటం వల్ల నాకు ఈ అవార్డు వచ్చింది నాకు అవార్డు రావడం వలన మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి మా వెన్నంటే ఉండే నన్ను ప్రోత్సహించి కంప్యూటర్ లోని ప్రత్యేక విభాగంలో మున్సిపల్ డేటాను ఆపరేటింగ్ చేసి మున్సిపాలిటీ ఆదర్శవంతంగా చేయాలని కమిషనర్ అశోక్ రెడ్డి అన్నారు అవార్డు అందుకున్న శ్రీకాంత్ కి ఎస్ కే జానకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి మేనేజర్ వీరారెడ్డి మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ వైస్ చైర్మన్ అలకసరితా కౌన్సిలర్లు కొణతం చిన్న వెంకటరెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు

ఉత్తమ ప్రతిభకు డాక్టర్ నిర్మల్ కుమార్ ప్రశంస పత్రం పొందుట పట్ల హర్షం

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 15 నిజం చెపుతాం

ప్రతి సంవత్సరం స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని వారి వారి శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వం ప్రశంసా పత్రం అందజేయడం జరుగుతుంది దీనిలో భాగంగా కోదాడ సామాజిక ఆరోగ్య కేంద్రంలో డెంటల్ సివిల్ సర్జన్ గా పనిచేస్తూ, తుంగతుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపరిండెంట్ గా పనిచేస్తున్న డాక్టర్ నిర్మల్ కుమార్ కు జిల్లా కలెక్టర్ తేజస్ నందనాల్ పవర్ చేతుల మీదుగా స్వాతంత్ర దినోత్సవ రోజు జిల్లా కేంద్రంలో ప్రశంస పత్రాన్ని స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నిర్మల్ కుమార్ మాట్లాడుతూ తనకు బాధ్యత మరింత పెరిగిందని, సంతోషంగా ఉందని, అంకితభావంతో పనిచేసిన వారికి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ప్రశంస పత్రం పొందడం పట్ల సహచర డాక్టర్లు ,ఆరోగ్య సిబ్బంది, మిత్రులు, వివిధ పార్టీ నాయకులు మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

అమరవీరుల త్యాగాల ఫలితమే మన దేశానికి స్వాతంత్రం

భారత ప్రజల స్వేచ్ఛకు ప్రజాస్వామ్యానికి ప్రతీక స్వాతంత్ర దినోత్సవం

సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్

సూర్యాపేట ఆగస్ట్ 15 నిజం చెపుతాం న్యూస్

ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే మన దేశానికి స్వాతంత్రం అని భారత ప్రజల స్వేచ్ఛకు ప్రజాస్వామ్యానికి ప్రతీక స్వాతంత్ర దినోత్సవం అని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించి అమర వీరులకు నివాళులర్పించి విలేకరులతో మాట్లాడాలి. గాంధీ మహాత్ముడు బాలగంగాధర్ తిలక్ నేతాజీ సుభాష్ చంద్ర బోస్ వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి ఎందరో మహనీయులు తెల్లదొరల పాలనకు చరమగీతం పాడుతూ 1947 ఆగస్టు 15వ తేదీన భారతమాత స్వేచ్ఛ వాయువులను పిలిచింది స్వాతంత్ర సంగ్రామంలో అలుపెరుగాక పోరాడిన సమరయోధుల కష్టాజితమే బ్రిటిష్ వారిని ఎదుర్కొని ప్రాణాలను పణంగా పెట్టి మన దేశానికి స్వాతంత్రం సంపాదించారు అని ఆయన అన్నారు. ఇక నాటి నుంచి నేటి వరకు భారత్ అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తూ ప్రపంచ దేశాల్లో పోటీ పడుతుంది ఈ ఏడాది స్వాతంత్ర దినోత్సవం వికసిత్ భారత్ అంటే భారత దేశ అభివృద్ధి 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశం నుంచి అభివృద్ధి చెందిన ఏటా భారత దేశ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు చరిత్ర ఆత్మకు ఎర్రకోట పైన దేశ ప్రధాని నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు పట్టణ రియల్ ఎస్టేట్ ఉపాధ్యక్షుడు పట్టేటి కిరణ్ పట్టణ ఉపాధ్యక్షుడు ఖమ్మం పాటి అంజయ్య గౌడ్ రియల్ రియల్ ఎస్టేట్ పట్టణ కార్యదర్శి అయితగాని మల్లయ్య గౌడ్ ఆకుల మారయ్య గౌడ్ పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీ నాయక్ పట్టణ గౌరవ సలహాదారుడు మందాది గోపాల్ రెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

వాచ్యతాండ స్కూల్ లో జాతీయ జెండా వేగరువేసిన టీచర్ ఉపేందర్

సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 15 (నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండలం వచ్చా తండాలో ఎంపీపీఎస్ స్కూల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం వాంకుడోతూ శ్రీను,మధు పిల్లలకు నోట్ బుక్స్,పెన్నులు పంపిణి చేశారు .ఈ కార్యక్రమం లో పంచాయతి సెక్రటరీ నరేందర్, రాత్తు నాయక్,బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు రాజు నాయక్,శంకర్ నాయక్,శ్రీను శంకర్,పాండు,రాజు,, పాల్గొన్నారు

పద్మశాలి యువజన సంఘం వద్ద జాతీయ జెండా ఎగరవేత

సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 15(నిజం చెబుతాం):78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పద్మశాలి యువజన సంఘం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల వల్ల వచ్చిన స్వాతంత్ర దినోత్సవం అని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు సురపల్లి జవహర్ యాదాద్రి పద్మశాలి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విడం సాయి కిషోర్ నేత,విడం వినోద్, సంగిశెట్టి నరేష్,సింగం భాస్కర్, సురపల్లి జనార్ధన్,వంగరి రఘుపతి,సూరపల్లి వెంకటేశం, సూరపల్లి శివాజీ,పగిడిమర్రి విష్ణు,సురపల్లి రాములు, దోర్నాల అంజయ్య,విడం వెంకటేశం,మేకని రామకృష్ణ, దోర్నాల లక్ష్మయ్య,మేకని శ్రీను, తదరితులు పాల్గొన్నారు.

జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, ఆగష్టు15(నిజంచెపుతాం) జనగామ జిల్లా కేంద్రంలో ధర్మకంచ మినీ స్టేడియంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు జిల్లా అధికార యంత్రాంగం ఘనస్వాగతం పలికారు.జిల్లా పోలీస్ యంత్రాంగం గౌరవ వందనం సమర్పించరూ.అనంతరం మూడు రంగుల తో కూడిన బెలూన్స్ ను గాలిలోకి వదిలేశారు.పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన వాహనంలో జనగామ జిల్లా అధికారులకు అనాధికారులకు ప్రజలకు ప్రజాప్రతినిధులకు అభివాదం తెలిపారు.ఆ తర్వాత జనగామ జిల్లా అభివృద్ధికి సంబంధించిన సందేశాన్ని బీర్ల ఐలయ్య అందజేశారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ,అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతూ తెలంగాణ లోని అన్నీ వర్గాల అబివృదే లక్ష్యం గా వడివడిగా అడుగులు వేస్తుందన్నారు.ఇందులో భాగంగా మన జనగామ జిల్లాను అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయుటతో పాటు అనేక ప్రభుత్వ కార్యక్రమాలలో జిల్లాను ప్రథమ స్థానంలో ఉండే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్, డీసీపీ, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్,ఆగస్టు15 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ కుమార్ జెండా ఎగురవేశారు.పతాకావిష్కరణ అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఆటపాటలతో అలరించారు.ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ చైర్మన్ మసనం శ్రీను బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా మసనం శ్రీను మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. విద్యార్థి దశలోనే భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని విద్యార్థులకు సూచించారు. స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా కొనియాడారు. అంతేకాకుండా స్వతంత్ర్య సమరయోధులు దేశం కోసం చేసిన త్యాగాలను గుర్తు చేశారు.వీరుల త్యాగాల వల్లే ఈనాడు దేశం శాంతియుతంగా, స్వేచ్ఛ యుతంగా ఉందని తెలిపారు. ప్రపంచంలో భారతీయులందరూ ఎక్కడున్నా ఆగస్టు 15నాడు స్వాతంత్ర దినోత్సవాన్ని పండుగలాగా ఘనంగా జరుపు కుంటున్నారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కోడి కృష్ణ,ఎర్రసాని నందు,ముషీర్, మసనం సిద్దు,గోసిక స్వామి,ఎక్కలదేవి కుమార్,కోడి అశోక్,మరగోని మహేష్,బోయ హరీష్,గోషిక రుషి, మునుకుంట్ల గణేష్,దీప మహేష్,గుండు నవీన్,మల్లిపెద్ది సంజీవ,గజం హరీష్, కార్తీక్, అర్పుల సాయి,చిక్కు వంశీ, గోశిక శ్రీనివాస్, బోయ సాయి తదితరులు పాల్గొన్నారు.

పిఎసిఎస్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్,ఆగస్టు15 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సంఘ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్,డైరెక్టర్లు దుబ్బాక శశిధర్ రెడ్డి,దొడ్డి శ్రీశైలం కురుమ, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 15 (నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఈసీ విద్యాసాగర్ పాఠశాలలో నిర్వహించినటువంటి 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలో ఉప్పల లింగస్వామి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ స్వాసంత్ర భారతదేశం మీ విద్యార్థి చేతుల్లోనే ఉందని మీరే రేపటి బావి భారత పౌరులని ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లి తండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని అన్నారు.గత 30 సంవత్సరాలుగా ఈసీ విద్యాసాగర్ పాఠశాల నారాయణపురం మండలంలోని ఆదర్శ పాఠశాలగ నిలిచిందని అన్నారు ఎంతోమంది విద్యార్థులను విద్య బుద్ధులు నేర్పి ఉన్నత స్థానంలో నిలవడానికి పాఠశాల చైర్మన్ కట్ల భాస్కరాచారి,ఎంతో కృషి చేశారని అన్నారు.పాఠశాలనే తన కుటుంబంగా భావించి ఎంతో శ్రద్ధతో విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని అన్నారు.అనంతరం వివిధ ఆటలలో గెలిచినటువంటి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో అందే యాదయ్య యాదవ్, నారాయణపురం మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అందే నరేష్ యాదవ్,మాజీ వార్డ్ నెంబర్లు ఎండి ముస్తఫా ఖాన్,నేర్లకంటి లావణ్య నాగరాజు,ఉప్పల నాగరాజు,విడం సాయి కిషోర్ నేత,బద్దుల పెద్ద మురళి, శీకీలామెట్ల శివప్రసాద్, యూత్ కాంగ్రెస్ నాయకులు కొండ నవీన్ గౌడ్,ఎండి వాజిత్, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మునుగోడు ఆగస్టు 15 (నిజం చెపుతాం): మునుగోడు మండల కేంద్రంలోని తాసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో ఘనంగా జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78వ సంవత్సరాన్ని జరుపుకుంటున్న సందర్భంగా, ఈ రోజు మనం గౌరవించే విలువలు–స్వేచ్ఛ, సమానత్వం మరియు న్యాయం కోసం పోరాడిన మన స్వాతంత్ర్య సమరయోధుల ధైర్యం, త్యాగం మరియు అచంచలమైన స్ఫూర్తికి ఈ రోజు నిదర్శనం.స్వేచ్ఛా భారత గాలి పీల్చుకోవడానికి తమ ప్రాణాలను అర్పించిన అసంఖ్యాక వీరులను సన్మానించుకుందాం. మేము బలమైన, మరింత సంపన్నమైన దేశాన్ని నిర్మించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు వారి వారసత్వం మాకు స్ఫూర్తినిస్తూనే ఉంది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78వ సంవత్సరాన్ని జరుపుకుంటున్న సందర్భంగా, ఈ రోజు మనం గౌరవించే విలువలు–స్వేచ్ఛ, సమానత్వం మరియు న్యాయం కోసం పోరాడిన మన స్వాతంత్ర్య సమరయోధుల ధైర్యం, త్యాగం మరియు అచంచలమైన స్ఫూర్తికి ఈ రోజు నిదర్శనం.స్వేచ్ఛా భారత గాలి పీల్చుకోవడానికి తమ ప్రాణాలను అర్పించిన అసంఖ్యాక వీరులను సన్మానించుకుందాం. మేము బలమైన, మరింత సంపన్నమైన దేశాన్ని నిర్మించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు వారి వారసత్వం మాకు స్ఫూర్తినిస్తూనే ఉంది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నరేందర్, ఎంపీడీవో పూజ వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

తహసిల్దార్ కార్యాలయంలో78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

తుర్కపల్లి, ఆగష్టు 15(నిజం చెపుతాం) :

తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దేశ నాయక్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ గుర్రం సురేష్ ,పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్సై తకుద్దిన్, సబ్ స్టేషన్ లో ఏ ఈ బిక్షపతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రుచిరా, పశు వైద్యశాలలో డాక్టర్ శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో దుర్గేశ్వరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాస్ ,ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ జంగిటి కృష్ణ, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్లు,రైతు వేదికల్లో ఏఈవోలు, పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, జాతీయ జెండాను ఎగరవేశారు . ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, సూపర్ండెంట్ వినోద్ రెడ్డి ,డిప్యూటీ తాసిల్దార్ కల్పన, ఏఎస్ఓ శ్రీనివాస్, ఆర్ ఐ లు జహంగీర్, రఘురాం ,ఎంపీడీవో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, అన్ని శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో 78వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన...తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ప్రభుత్వ అధికారులు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 15(నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రం శరవేగంతో అభివృద్ధి చెందుతూ దేశంలోనే తలమానికంగా ఉంటున్నదని తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు 78వ భారత స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన వేడుకలలో ఆయన జాతీయ పతాకావిష్కరణ గావించి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.... స్వాతంత్ర్య సమర యోధులకు, అమర వీరుల కుటుంబాలకు, ప్రియమైన జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా న్యాయమూర్తులకు, అధికారులకు, అనధికారులకు, కర్షక, కార్మిక, పాత్రికేయులకు, విద్యార్థినీ విద్యార్థులకు 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాధన తరువాత ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అన్ని రంగాలలో రాష్ట్రం ప్రగతి పథంలో శరవేగంగా అభివృది చెందుతూ, దేశం లోనే తలమానికంగా ఉంటున్నది.

నరసింహుడీ సేవలో ప్రముఖులు

యాదగిరిగుట్ట, ఆగస్టు15(నిజంచెపుతాం) యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానాన్ని గురువారం సాయంత్రం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద కుటుంబ సమేతంగా మరియు టూరిజం శాఖ ఎండి డాక్టర్ కే లక్ష్మి వేరువేరుగా స్వామివారిని దర్శించుకున్నారు. బాలయ్య అర్చకులు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రధాన ఆలయంలో స్వయంభువు దర్శనానికి ప్రత్యేక వెసులుబాటు కల్పించారు. అనంతరం అద్దాల మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం నిర్వహించగా, ఆలయ అధికారులు స్వామివారి అభిషేక లడ్డు ప్రసాదం అందజేశారు.

78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసిన పలువురు ప్రభుత్వ అధికారులు రాజకీయ పార్టీ నాయకులు.

పోలీస్ స్టేషన్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన ఎస్సై రవీందర్ నాయక్.

మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్. మార్కెట్ కమిటీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి.

నేరేడుచర్ల ఆగస్టు 15 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడు చర్ల మున్సిపాలిటీ కార్యాలయంలో ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసిన మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత కమిషనర్ అశోక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కౌన్సిలర్ చిన్న వెంకటరెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు రణపంగానాగయ్య షేక్ బాషా వేమూరి నాగమణి నారాయణ లలిత భరత్ కుంకు సులోచన శ్రీనివాసరావు సిపిఎం పార్టీ కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత నగేష్ మున్సిపల్ సిబ్బంది వార్డ్ ఆఫీసర్లు మెప్మా సిబ్బంది శానిటేషన్ సిబ్బంది మున్సిపాలిటీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్పెషలా అవార్డు వచ్చిన కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్ శానిటేషన్ సిబ్బంది ఎస్ కే జానీ .కి మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ వైస్ చైర్మన్ అలకా సరిత మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి కౌన్సిలర్ కొణతం చిన్న వెంకటరెడ్డి శ్రీకాంత్ కు జానకి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

.వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి మార్కెట్ కమిటీ కార్యదర్శి సన్నీ సూపర్వైజర్ మహమ్మద్ సమీర్. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.నేరేడుచర్ల పోలీస్ స్టేషన్లో ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసిన నేరేడుచర్ల పోలీస్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ ఈ కార్యక్రమంలోపోలీస్ సిబ్బంది. పాల్గొన్నారు.మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన వ్యవసాయ అధికారి జావిద్ ఏ ఈ ఓ లు అన్వేష్ నిర్మల పాల్గొన్నారు..మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసిన స్పెషలాఫీసర్ మోహన్ బాబు .తాహసిల్దార్ కార్యాలయంలో ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసిన డిప్యూటీ తాసిల్దార్ మౌనిక ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ చంద్రావతి జూనియర్ అసిస్టెంట్ అబ్బాస్ రెవిన్ ఇన్స్పెక్టర్ నరసయ్య ధరణి ఆపరేటర్ గణేష్ రెవెన్యూ మండల సర్వేయర్ గాయత్రి వీఆర్ఏలు రెవెన్యూ సిబ్బంది రామకృష్ణ నాగరాజు దేవయ్యతదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్లసహకార సంఘంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసిన సహకార సంఘం చైర్మన్ దొండపాటిఅప్పి రెడ్డి సహకార సంఘం డైరెక్టర్ దేవులపల్లి శంకరాచారి సీఈఓ శ్రీనివాస్ సహకార సంఘం సిబ్బంది డైరెక్టర్లు పాల్గొన్నారు .ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజా ప్రతినిధులు అన్ని రాజకీయ పక్ష పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్వాయి కృష్ణమూర్తి మృగ మాలిక సోమేశ్వర సోమప్ప దేవస్థానం చైర్మన్ చిత్తలూరి సత్యనారాయణ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్ కొనతం చిన్న సీతారాం రెడ్డి గజ్జల కోటేశ్వరరావు మండల కిసాన్ అధ్యక్షులు కత్తి శ్రీనివాస్ రెడ్డి యడవల్లి నర్సిరెడ్డి యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇసాక్ మారయ్య గౌడ్ .టిడిపి మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య జంగయ్య జనసేన పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గం ఇంచార్జి సిరి కొప్పుల నాగేశ్వరరావు.బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడుసంకల మద్ది సత్యనారాయణ రెడ్డి బాల వెంకటేశ్వర్లు తాళ్ళ నరేందేర్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ పట్టణ ఇంచార్జ్ నాగండ్ల శ్రీధర్ సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నాగేష్ సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శిధనంజయ నాయుడు కత్తి శ్రీనివాస్ రెడ్డి ప్రజా ప్రతినిధులు వ్యాపారస్తులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నకిరేకల్ 78వ గణతంత్ర దినోత్సవ వేడుక

ఆగస్ట్ 15 నకిరేకల్ (నిజం చెప్తాం) నకిరేకల్ పట్టణంలో క్రమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మెడికల్ అసోసియేషన్ తరపున 78వ స్వాతంత్రవ దినాన్ని పురస్కరించుకొని అసోసియేషన్ అధ్యక్షులు మిరియాల కనకయ్య జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులను వారి కృషిని స్మరించుకుంటూ వారి ఆశయాలను నిలబెట్టుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మిరియాల కనకయ్య తో పాటు ఉపాధ్యక్షుడు చిలుకూరి విశ్వనాథం సెక్రెటరీ కోట సతీష్ కుమార్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ యానాల రజినీకాంత్ రెడ్డి కోశాధికారి మిరియాల రమేష్ విజయ్ నరసింహ రామాంజనేయులు మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

హర్ ఘర్ తిరంగా దేశ ప్రధాని గారి పిలుపుమేరకు కేంద్ర సంగీత నాటక అకాడమీ

సూర్యాపేట్ ఆగస్టు 15 నిజం చెపుతా%శీ% న్యూస్

సూచనలతో ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార అవార్డు గ్రహీత పేరిణి రాజ్ కుమార్ గారు సూర్యాపేట జిల్లా నవోదయ స్కూల్ ప్రిన్సిపాల్ మారం లింగారెడ్డి గారు మరియు స్కూల్ స్టాఫ్ సహకారంతో హర్ ఘర్ తిరంగా 1000 వెయ్యి మంది విద్యార్థినీ విద్యార్థులతో ర్యాలీని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి హర్ ఘర్ తిరంగా ర్యాలీని జాతీయ జెండాతో ఇనాగ్రేట్ చేసి మొదలుపెట్టారు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి గారు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ గారు నవోదయ స్కూల్ ప్రిన్సిపల్ మారం లింగారెడ్డి గారు జాతీయ అవార్డి పేరిణి రాజ్ కుమార్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు

గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ లో ఘనంగా 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

టేకులపల్లి ఆగస్టు 15 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ వారి ఆధ్వర్యంలో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు దీనిలో భాగంగా విద్యార్థులు దేశం పట్ల భక్తి భావన తో తిరంగా పతాకాలను చేతపట్టి జాతీయ నినాదాలతో స్వాతంత్ర్య సమర యోధుల వేష ధారణ లతో విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు అందరినీ అలరించాయి. విద్యార్థులు జాతీయ నినాదాలతో హోరెత్తించారు తదనంతరం జరిగిన జెండా వందన కార్యక్రమంలో గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ అధినేత బోడ పుణ్య నాయక్ జాతీయ నాయకుల చిత్ర పటానికి పూల మాల వేసి జాతీయ పతాకావిష్కరణ గావించారు ఈ సందర్భంగా పుణ్య నాయక్ మాట్లాడుతూ దేశం అల్లకల్లోల పరిస్థితి కి కారణం దేశంలో సమైఖ్య భావన లేకపోవడమే కనుక విద్యార్థులలో దేశం పట్ల భక్తి భావన పెంపొందించడం వారినీ దేశాభివృద్ధి దిశ గా నడపడం ముఖ్య వుద్దేశం అని వ్యాఖ్యానించారు.ప్రతిఒక్కరూ ఒకరికొకరు సహాయసహకారాలు అందించుకోగలిగితే దేశం సస్యశ్యామలం గా సుభిక్షంగా వుంటుంది కనుక దేశం యొక్క అభివృద్ధి మనందరి బాధ్యత అని తెలియజేశారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ చైర్మన్ బోడ పుణ్య నాయక్ మరియు ప్రిన్సిపల్ బొడ్డుపల్లి బ్రహ్మచారి, అధ్యాపకుల బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు శ్రీ రేగా కాంతారావు పిలుపుమేరకు

ఇల్లందు ఆగస్టు 15 (నిజం న్యూస్) సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సాగునీరు ఇల్లందు నియోజకవర్గానికి సీతారామ ప్రాజెక్టును మంజూరు చేయాలని ఇల్లందు రైతాంగానికి న్యాయం చేయాలని ఇల్లందు నియోజకవర్గ కామేపల్లి గార్ల మండలాల నుండి కాలువలు వెళుతున్నా అక్కడి రైతాంగానికి ఎటువంటి ఉపయోగం లేదు కావున గోదావరి నది పరివాహక ఆయకట్టు ప్రాంత రైతులకు సాగునీరు అందించకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఇల్లందుకు నీరివ్వకుండా రైతులను దగా చేస్తూ నీరు ఉన్న చోటికే నీటిని తీసుకెళ్లే కుట్రలను చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మొండి వైఖరిని నిరసిస్తూ ఇల్లందుకు వెంటనే సీతారామ ప్రాజెక్ట్ మంజూరు చేయాలని డిమాండ్ పుచు గూడ పంప్ హౌస్ వెళ్లే క్రమంలో ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల్ రాజేందర్ కొత్తగూడెం మున్సిపల్ చైర్మన్ కాపు సీతామాలక్ష్మి జిల్లా నాయకులు లక్నినేని సురేందర్ వీరితోపాటు టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మెర వరప్రసాద్ ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ తెలంగాణ ఉద్యమ నాయకుడు హరి ప్రసాద్ యాదవ్ వారిని అక్రమ అరెస్టు చేసి కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ తరలించారు

12వ వార్డులో అంబరాన్ని అంటిన ముప్పన్నెల సంబరాలు

- జెండా ఆవిష్కరించిన దిండిగల రాజేందర్ సిరివేరి అనిత సత్యనారాయణ

ఇల్లందు ఆగస్టు 15 (నిజం న్యూస్)ఇల్లందు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ 12వ వార్డు కౌన్సిలర్ సిలివేరీ అనిత సత్యనారాయణ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి 12వ వార్డులో పలుచోట్ల జెండా ఆవిష్కరించి 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం చిన్నారులకు వి ం. ా ం ం ల ం పంచిపెట్టారుసందర్భంగా మాట్లాడుతూబ్రిటీష్ పరిపాలన నుంచి దేశానికి విముక్తి కోసం జరిగిన అనేక పోరాటాల్లో ఎందరో దేశ భక్తులు పాల్గొన్నారనిస్వాతంత్ర్య దినోత్సవం అనేది భారతదేశం కోసం తమ ప్రాణాలను త్యాగంచేసిన అనేకమంది పోరాటాలను గౌరవించే బహుముఖ వేడుక అనిభారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యంగా అవతరించిందని న్యాయం స్వేచ్ఛ,సూత్రాల ఆవిష్కతను నొక్కి చెబుతూ ప్రజల చేత ప్రజల కోసం ప్రజల యొక్క ఏర్పాటుకి గత ప్రభుత్వం పునాది వేసిందని గత విజయాలను గుర్తు చేసుకుంటూ భవిష్యత్తు ఆకాంక్షలకోసం ప్రతీఒక్క భారతీయుడు పోరాట యోధుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని కోరారుకార్యక్రమంలోపట్టణ నాయకులు 12వ అభివృద్ధి కమిటీ సభ్యులు బస్తీ పెద్దలు అంగన్వాడి టీచర్లు యువత మహిళ తదితరులు పాల్గొన్నారు

మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ పార్టీమాజీ చైర్మన్ కనుబుద్ధి దేవా

భద్రాచలం ఆగస్టు 15 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:చర్ల మండలం గన్నవరం కాలనీకి చెందిన వెట్టి కృష్ణ డెంగ్యూ ఫీవర్ తో గురువారం ఉదయం భద్రాచలం లో ఒక ప్రైవేట్ ఆస్పత్రి నందు జాయిన్ అవ్వడం జరిగింది జ్వరం అధికం అవ్వడంతో ప్లేట్లెట్స్ 19 వేలకు చేరుకోవడంతో అత్యవసరంగా ప్లేట్లెట్స్ ఎక్కించాలని డాక్టర్స్ సూచించారు వెంటనే వారి బంధువుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లాసోషల్ మీడియా మాజీ చైర్మన్.కనుబుద్ధిదేవా.స్పందించి,వారి స్వగ్రామం కె లక్ష్మి పురం నుండి భద్రాచలం వచ్చి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు బి పాజిటివ్ గ్రూప్ రక్తదానం చేశారు.

కార్మికుల స్వేచ్ఛపై పంచాయతీ అధికారుల ఉక్కుపాదం

- స్వతంత్ర దినోత్సవ వేడుకలకు దూరంగా.చెత్త కుప్పలకు దగ్గరగా.పంచాయతీ కార్మికులు

- పంద్రా ఆగస్టు నాడు కూడా కార్మికులతో చెత్త ఎత్తిచ్చిన అధికారులు

భద్రాచలం ఆగస్టు 15 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఎండ వాన చలి అంటూ కాలంతో సంబంధం లేకుండా తమ ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా ప్రాణాలను పణంగా పెట్టి పారిశుద్ధ్య పనులు చేస్తూ ప్రజారోగ్యాన్ని కాపాడుతున్న గ్రామపంచాయతీ కార్మికుల కు స్వతంత్ర దినోత్సవ వేడుకలలో కూడా పాల్గొనే అదృష్టం లేకుండా భద్రాచలం పంచాయతీ అధికారులు చర్యలకు పాల్పడ్డారు. స్వతంత్ర ఫలాలు అందరికీ సమానంగా అందిన నాడే నిజమైన స్వాతంత్ర దినోత్సవం అని మహనీయులు చెప్పిన మాటలను ఉపన్యాసాలకే పరిమితం చేస్తూ పంద్రాగస్టు నాడు కూడా పంచాయతీ కార్మికులతో చెత్త ఎత్తి వారి నిరంకషత్వాన్ని మరోసారి చాటుకున్నారు. పంద్రాగస్టు నాడు కూడా కార్మికులతో చాకిరీ చేయించినభద్రాచలంగ్రామపంచాయతీ అధికారుల తీరు ఇప్పుడు వివాదంగా మారింది. గురువారం దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరు స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని మిఠాయిలు పంచుకుంటూ మహనీయులు తీసుకొచ్చిన స్వతంత్రాన్ని సంబరం లాగా జరుపుకుంటుంటే భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులకు మాత్రం సెలవు ఇవ్వక పోగా కనీసం జెండా ఆవిష్మరణ కార్యక్రమానికి కూడా ఆహ్వానించకుండా విధులలో ఉండాలని ఆదేశించారు. అధికారుల ఆదేశాలతో నిత్యాయ స్థితిలో ఉన్న పంచాయతీ కార్మికులు జెండా పండుగకు దూరంగా మురికి చెత్త కుప్పలకు దగ్గరగా విధులు నిర్వహించారు. అధికారులు మాత్రం తెల్ల చొక్కాలు ధరించి జేబులకు జాతీయ జెండాలను ఉంచుకొని ఉత్సవాలలో పాల్గొని మిఠాయిలు పంచుకొని జండా ఆవిష్మరణ అనంతరం కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతూ పంచాయతీ కార్మికుల మాత్రం పంద్రా ఆగస్టు నాడు కూడా చాకిరి చేయించడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు.స్వతంత్ర దినోత్సవం నాడు కూడా పనిచేయడం దుర్మార్గంగడ్డం స్వామి సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శికార్మికుల హక్కులు చట్టాలను కాలరాటమే కాకుండా భారతదేశ పౌరులకు అందుతున్న కనీస స్వేచ్ఛను కూడా భద్రాచలం పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వకపోవడం దారుణం.స్వాతంత్ర దినోత్సవ నాడు పంచాయతీ కార్మికులతో పనిచేయిస్తున్నారంటే కార్మికుల పట్ల అధికారుల వైఖరి స్పష్టమవుతుంది. దేశ మొత్తం స్వతంత్ర దినోత్సవ వేడుకలను పండగ వాతావరణం జరుపుకుంటుంటే భద్రాచలం కార్మికులు మాత్రం పారిశుద్ధ్య పనులకే పరిమితం అవటం అంటే వారికి ఇంకా స్వతంత్ర ఫలాలు అందడం లేదని స్పష్టమవుతుంది. స్వతంత్ర దినోత్సవ వేడుకలలో ఇటువంటి దుశ్చర్యలకు పాలుపడ్డ అధికారులపై జిల్లా కలెక్టర్ ఐటిడిఎపిఓ వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాం.లేనిపక్షంలో భద్రాచలం పంచాయతీ అధికారులపై కార్మిక శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నాం.

78వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

- టీడీపీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన

- టీడీపీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ

ఇల్లందు ఆగస్టు 15 (నిజం న్యూస్)78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈరోజు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ జాతీయ జెండాను ఆవిష్కరించారుఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అలాగే భారతదేశ స్వతంత్ర కోసం ఎందరో మహానుభావులు పోరాడి, ప్రాణాలు అర్పించి ఈ దేశ స్వాతంత్రని తీసుకొచ్చారని ఈ దేశాన్ని ప్రగతి పదం వైపు నడిపించి సామాన్యుడు సైతం అని విధాలుగా అభివృద్ధి చెందినప్పుడు దేశ స్వాతంత్రనికి పూర్తిగా సంతృప్తి చెందినట్టు అవుతుంది అని వారు అన్నారుదేశ స్వాతంత్ర%శీ% కోసం పారాడిన ప్రతి ఒకరి ఆశయాలను ముందుకు తీసుకెళల్సిన బాధ్యత మన అందరి పై ఉందన్నారు...ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు,తెలుగుదేశం పార్టీ పట్టణ సీనియర్ నాయకులు శ్యామ్ తీవరి, చిల్లమల బాబు, కడారి నటరాజ్, టిఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు దాసరి గోపాలకృష్ణ ,దేవరకొండ నవీన్, వాసం వినీత్,పొదిలా శ్యామ్,కటిక శ్యామ్, రాజ్ కుమార్ పాసి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు

దివ్య హైస్కూల్.విద్యా స్థలం లోఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

- అలరించిన చిన్నారుల కళారూప ప్రదర్శనలు

భద్రాచలం ఆగస్టు 15 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలోని దివ్య హైస్కూల్ సంస్థల ఆవరణలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ముందుగా జాతీయ పతాకాన్ని దివ్య హైస్కూల్ కళాశాల డైరెక్టర్.కెవి .రమణ ఎస్ వి. కిషోర్. ఆవిష్కరించి చిన్నారులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించగా అనంతరం దివ్య హైస్కూల్ ఉద్దేశించి విద్యాసంస్థల డైరెక్టర్ కె.వి .రమణ ఎస్ .వి. కిషోర్. మాట్లాడుతూ ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేసి స్వాతంత్ర్యాన్ని సాధించారని అన్నారు. మహనీయుల త్యాగ ఫలితంగానే నేడు భారత మాత స్వేచ్ఛ వాయువుని పిలుస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థినీ విద్యార్థులు చిన్ననాటి నుండి దేశం పై ప్రేమ గౌరవం పెంచుకోవాలని దేశభక్తిని పెంపొందించుకుంటూ దేశానికి సేవ చేసే ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. క్రమశిక్షణతో విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అవరోధించిన నాడే నాటి మహనీయుల త్యాగం ఫలించినట్టు అవుతుందని కె.వి.రమణ అభిప్రాయపడ్డారు. అనంతరం విద్య హై స్కూల్. సంస్థల చిన్నారులు దేశభక్తి గీతాలు ఆలపించడంతోపాటు వివిధ కళారూపాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. వేడుకలకు వచ్చిన విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు మిఠాయిలు పంచి ఉత్సవాలను ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో కార్మికులు ఐక్య పోరాటాలు చేయాలి

సూర్యాపేట ఆగస్టు 15 నిజం చెపుతా%శీ% న్యూస్ నెమ్మాది వెంకటేశ్వర్లుసీఐటీయూ జిల్లా కార్యదర్శి స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో కార్మికులు ఐక్య పోరాటాలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు..78 వ స్వాతంత్ర్య పోరాట ఉత్సవాల సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో సూర్యపేట్ పట్టణం లోని పూల సెంటర్ లో పెయింటర్స్ సంఘము ఆధ్వర్యం లో ఘనంగా జెండావిష్కరణ కార్యక్రమం జరిగిందీ...ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న స్వాతంత్ర ఫలాలు అందరికీ అందడం లేదని, పరాయి పాలనకు వ్యతిరేకంగా దేశం లో రైల్వే కార్మికులు మొట్ట మొదటి సారిగా బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతి రేకంగా పెద్ద ఎత్తున సమ్మెలు చేశారని, జౌల్ మిల్లు కార్మికులు , వస్త్ర పరిశ్రమ కార్మికులు పోరాటాలు చేసీ కనీస వేతనాలు చట్ట రూపం లో సాధించుకున్నారని , అనేక చట్టాలు పరాయి పాలనలో సాధించుకుంటే నేడు బీజేపీ ప్రభుత్వం అధికారము లోకి వచ్చిన తర్వాత 44కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికులకు వ్యతిరేకమైన విధానాలు అమలు చేస్తున్నారని ఆయన అవేదన వ్యక్తం చేశారు... ప్రజల మధ్య మత, కుల,ఘర్షణలు పెట్టీ దేశాన్ని బీజేపీ పాలిస్తుందని అయన విమర్శించారు.. దేశం లో కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులను తెచ్చి కార్మికుల శ్రమ దోసుకుంటున్నారని నెమ్మాది తెలిపారు...రానున్నా కాలం లో దేశం లో విభజన మత రాజకీయాలకు పాల్పడుతున్న మతతత్వ బీజేపీ నీ దూరంగా పెట్టా లని, దేశ సమైక్యత సమగ్రత కొరకు రాజ్యంగ పరిరక్షణ కోసం, భారత రాజ్యాంగాన్ని కాపాడు కోవడం కోసం కార్మిక కర్షక ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని అయన పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో పెయింటర్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పేరాల వెంకన్న మొండి కత్తి వెంకన్న, మార్క్ రఫీ, మస్తాన్, క్రిష్ణ, వీరా స్వామి ధానేల్, వెంకన్న, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

అమరుల త్యాగఫలం మనం అనుభవిస్తున్న స్వాతంత్రం

- భద్రాద్రిప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి

భద్రాచలం ఆగస్టు 15 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పురస్కరించుకొని భద్రాచలం బ్రిడ్జి సెంటర్లోని చెక్పోస్ట్ అడ్డ ఆటో రిక్షా కార్మిక సంఘం నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో డా.భూసిరెడ్డి శంకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ముప్పన్నెలజెండానుఎగురవేశారు.ఈ సందర్భంగా డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి ప్రసంగిస్తూ, స్వతంత్రం కోసం పోరాడి అసువులు బాసిన అమరవీరుల త్యాగఫలమే నేడు మనంపిలుస్తున్న స్వేచ్ఛా వాయువులు అనుభవిస్తున్న స్వతంత్ర ఫలం అని భద్రాద్రిప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు డా.బుసిరెడ్డి శంకర్ రెడ్డి ఉద్ఘాటించారు.నేటి యువతరం ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు ఆనాటి అమరవీరుల స్వతంత్ర సమరయోధుల ఆదర్శాలను పునికి పుచ్చుకొని వారి స్ఫూర్తితో సమాజానికి సేవ చేయాలని భారతదేశ ఔన్నత్యాన్ని సంస్కృతి సాంప్రదాయాలను నలదిశల చాటాలని డాక్టర్ భూశి రెడ్డి శంకర్ రెడ్డి పాల్గొన్న స్కూలు విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి హితోపదేశం చేశారుఈ కార్యక్రమంలో చెక్పోస్ట్ అడ్డా ఆటో డ్రైవర్లు వారి కుటుంబ సభ్యులతో పాటుగా స్కూలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా స్వాతంత్ర వేడుకలు

పెనుబల్లి :ఆగస్టు 15 (నిజం న్యూస్) పెనుబల్లి మండలంలో ఆవరణలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. యం పిడిఓ, తాహసీల్దార్ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్నిప్రత్యేక అధికారి శ్రీనివాసులు, తాహసీల్దార్ ప్రతాప్ ఆవిష్కరించారు చిన్నారులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు అనంతరం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేసి స్వాతంత్ర్యాన్ని సాధించారని అన్నారు. మహనీయుల త్యాగ ఫలితంగానే నేడు భారత మాత స్వేచ్ఛ వాయువుని పిలుస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థినీ విద్యార్థులు చిన్ననాటి నుండి దేశం పై ప్రేమ గౌరవం పెంచుకోవాలని దేశభక్తిని పెంపొందించుకుంటూ దేశానికి సేవ చేసే ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. క్రమశిక్షణతో విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అవరోధించిన నాడే నాటి మహనీయుల త్యాగం ఫలించినట్టు అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో యం పిడిఓ అన్నపూర్ణ, ఎంపివో, ఆర్ ఐ పలు నాయకులు మీడియా మిత్రులు పాల్గొన్నారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అప శృతి

టేకులపల్లి ఆగష్టు 15 (నిజం చెబుతాం న్యూస్)మండల కేంద్రమైన టేకులపల్లి లోని ఎస్ బిఐ కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆపశృతి జరిగిన సంఘటన. వివరాలు విలా ఉన్నాయి. టేకులపల్లి ఎస్ బి ఐ లో సింగరేణి మండలం జేత్రాం తండా కు చెందిన కేలోత్. నరేష్. బ్యాంకులో ఎఫ్ ఓ ఎస్ అవుట్ సోర్స్ ఉద్యోగిగా గత కొద్ది కాలం నుండి పనిచేస్తున్నారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ను ఎగురవేసేవెందుకు స్లాబ్ మీదికి జండా పట్టుకొని ఎక్కడంతో ,జెండాతో పాటు ఉన్న కర్ర ఇనుప కర్ర హై టెన్షన్ 33/11 కె.వి లైన్ వైర్ తగిలి షాక్ కు గురయ్యారు. దీంతో అక్కడికక్కడే స్పృహ కోల్పోయి,ఒళ్ళు మొత్తం కాలిపోయి కింద పడిపోయాడు. వెంటనే గమనించిన బ్యాంకు మేనేజర్ తన సొంత కారులో తోటి సిబ్బంది హుటాహుటిన కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, నరేష్ పరిస్థితి విషమించడంతో చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.

మురిసిన ముప్పన్నెల జెండా...

- జెండా ఎగరవేసిన తహసిల్దార్ ,ఎంపీడీవో, వైద్యులు, ప్రత్యేక అధికారులు.

కరకగూడెం, ఆగస్టు 15 (నిజం న్యూస్): కరకగూడెం మండల వ్యాప్తంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని స్థానిక రక్షకభటుల నిలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, ఇన్చార్జి ఎంపీడీవో దేవ వర కుమార్,తహసిల్దార్ కార్యాలయంలో, తహసిల్దార్ నాగ ప్రసాద్ ,ప్రాథమిక వైద్యశాలలో, వైద్యాధికారి కారం మధు, ఆయుర్వేదిక్ వైద్యశాలలో, కుమారస్వామి, ప్రభుత్వ పాఠశాలలు, గ్రామీణ బ్యాంక్, రైతు వేదికలు, 16 గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు, వివిధ పార్టీల కార్యాలయాల్లో జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మండల ప్రజలకు 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛను ఎంతోమంది అమరుల త్యాగఫలం మీద ఏర్పడిందని వారు తెలిపారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, కార్యదర్శులు, పలు పార్టీల నాయకులు, ప్రజలు విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

78 స్వతంత్ర సమరయోధుల ఫోటోలను పోస్ట్ కార్డులపై వేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కార్టూనిస్ట్ రాము నాగార్జునపు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 15, (నిజం న్యూస్)78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ కు చెందిన ప్రముఖ చిత్రకారుడు కార్టూనిస్టు నాగార్జునపు రాము వినూత్నంగా తన చిత్రకళ తో 78 మంది స్వాతంత్ర సమరయోధుల చిత్రాలను ఒక్కొక్క చిత్రం కేవలం ఐదు నిమిషాల్లో పోస్ట్ కార్డు సైజులో చిత్రించి 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవం రోజున మనకు స్వతంత్రం రావడానికి కారకులైన మహానుభావుల చిత్రాలను చిత్రించి వారిని స్మరించుకోవడం లో చాలా ఆనందాన్ని పొందాను మనకు ఈ స్వాతంత్రం రావడానికి కారకులైన ప్రతి ఒక్కరికి నివాళులు అర్పిస్తూ చిత్రాలను గీశాను అని తెలియజేశారు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15,(నిజం న్యూస్)స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉప్పల్ మజీద్ వద్ద గల వార్డు ఆఫీస్ లో జాతీయ జెండావిష్కరణ ను ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ ఉచిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొని జెండాను ఎగరవేశారు ,ఈ కార్యక్రమంలో ఉప్పల్ భరత్ నగర్ వాసులు పాల్గొన్నారు, అనంతరం ఉప్పల్ డివిజన్లోని పలు కాలనీలలో పాల్గొని స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15,(నిజం న్యూస్) ఉప్పల్ బాజీ శాసనసభ్యుడు బిజెపి రాష్ట్ర నాయకులు బేతి సుభాష్ రెడ్డి నివాస వద్ద కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాలు ఎగురవేసి శుభాకాంక్షలు తెలుపుకొని స్వీట్లు పంచుకున్నారు ,హబ్సిగూడ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కక్కిరేణి హరీష్ నివాస వద్ద స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జండా ఎగరవేశారు, అనంతరం కార్యకర్తలకు నాయకులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, అనంతరము హెచ్ఎంటి మజీద్ దగ్గర మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తా, సావర్కర్ నగర్, ఎన్ఎస్ఎల్ కౌంటిలలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తో కలిసి జండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేశారు, స్వతంత్ర కోసం కష్టపడిన మహా నాయకులు గురించి ప్రసంగించడం జరిగింది,

మల్హార్ రావు.(భూపాలపల్లి) ఆగస్టు 15 (నిజం చెపుతాం న్యూస్) మండలంలో గురువారం ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగవైభవంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్యాం సుందర్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రవికుమార్, పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ ఇప్ప మొ%శీ%డయ్య, కొయ్యూర్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ నరేశ్, జూనియర్ కళాశాలలో ప్రిన్స్ పాల్ విజయదేవి, కొయ్యూర్ రేంజ్ కార్యాలయంలో రేంజర్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో వైద్యాధికారి రాజు,పశు వైద్యశాలలో వైద్యాధికారి జగపతి రావు,విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కొయ్యూర్ లో ఏఈ సంపత్ యాదవ్ తోపాటు ఆయా గ్రామపంచాయతీల్లో పంచాయతీ కార్యర్యులు అన్ని ప్రభుత్వ, ప్రయివేటు ప్రయివేటుపాఠశాలలు,అంగన్ వాడిలు, వివిధ రాజకీయ పార్టీలు,అంబెడ్కర్, కుల సంఘాల ఆధ్వర్యంలో మూడు రంగుల మువ్వెన్నెల జెండాను ఆవిష్కరణ చేసి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ ప్రకాష్ రావు,డైరెక్టర్ వొన్న తిరుపతి రావు,సంగ్గేం రమేష్, అన్ని వర్గాల మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు,ప్రజలు,విద్యార్థులు పాల్గొన్నారు.

వెల్గటూర్ ఆగస్టు 15 (నిజం చెపుతాం)78 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రం తో పాటు ఆయా గ్రామాల్లో జాతీయ పతాకాన్ని ఎగరవేసి.ప్రత్యేక అధికారులు పండగల జరుపుకున్నారు.మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం,విద్యావనరుల కేంద్రం, వెలుగు కార్యాలయం, పోలీస్ స్టేషన్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,విద్యుత్ సబ్ స్టేషన్, మోడల్ స్కూల్,జ్యోతిబాపూలే గురుకులం,వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం,,పోస్ట్ ఆఫీస్,కస్తూరిబా బాలికల పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మండల పరిషత్ ప్రయమరి స్కూల్, గ్రంథాలయం,గ్రామ పంచాయితీ,పశు వైద్యశాల,తదితరులు ప్రయివేటు పాఠశాలలు,ప్రయివేటు జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ఆయా కార్యాలయాల అధికారులు,మాజీ ప్రజాప్రతినిధులు భారత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పిస్తు జాతీయ గీతాన్ని ఆలపించారు.అంబెడ్కర్ యువజన మండల,శాఖ,ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సంబంధిత నాయకులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అంబెడ్కర్ కూడలి వద్ద శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థినులు చేసిన నృత్యాలు పలువురినిఅలరించాయి.అలాగే గ్రామాల్లో ,పంచాయతీ ప్రత్యేక అధికారులు మువ్వన్నెల జెండాను ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో,తహసీల్దార్ ఆర్ శేఖర్, మండల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి,ఎంపిఓ శ్రీనివాస్, ఎస్సై ఉమా సాగర్,ఏపిఎం చంద్రకళ పశువైద్య ధికారి శ్రీ ప్రియా,ఇంచార్జి వైద్యాధికారి లవ కుమార్,ప్రిన్సిపాల్ కట్ల శ్రీనివాస్,తాజా,సహకార సంఘం అధ్యక్షుడు గోలి రత్నాకర్, అధికారులు,మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

78వ స్వతంత్ర దినోత్సవం, ముఖ్య అతిథులుగా జాతీయ జెండాను ఆవిష్కరించిన బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 15,(నిజం న్యూస్)చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ క్యాంపు కార్యాలయంలో 78 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్.ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని అనంతరం డివిజన్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చిల్కానగర్ అంబేద్కర్ నగర్, బీరప్ప గడ్డ సౌత్ ప్రశాంత్ నగర్ అసోసియేషన్, న్యూరామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్,ఉప్పల్ ప్రైవేట్ క్యాబ్ డ్రైవర్ అసోసియేషన్, చిల్కానగర్ చౌరస్తాలో, బీరప్ప గడ్డ లైబ్రరీ వద్ద , కళ్యాణపురి ఇందిరానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ , కుమ్మరి కుంట వెల్ఫేర్ అసోసియేషన్, న్యూ రామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ , చైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ ల లో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు అంబటి జగదీష్, విబి నరసింహ , ఎదుల కొండల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, మహమూద్, మాస శేఖర్, చేర్యాల శ్రీనివాస్, సకినాల ప్రసాద్, బాల్ రెడ్డి,రవీందర్ గౌడ్, అశోక్ చారి, ఆటో శీను రామాంజనేయులు , బాలు,ఎండీ షఫీ ,ఎండీ హనీఫ్ మహమ్మద్ గౌస్, సుందర్, ప్రసాద్ చారి, శ్రీనివాస్ యాదవ్, జిల్లాల ప్రవీణ్, శ్యామ్, బాలు, బంటి, బొల్లం లక్ష్మణ్, హరీష్ రావు, నరసింహ చారి, మహిళా నాయకురాలు శైనాజీ, అనసూయ ,అంజలి, రాజ్యలక్ష్మి, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15,(నిజం న్యూస్) 78 వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ముందుగా ఫ్లాగ్ హోస్టింగ్ ఉప్పల్ జిహెచ్ఎంసి కార్యక్రమంలో అప్పిగూడ కార్పొరేటర్ కక్కిరేని చేతన పాల్గొన్నారు, అనంతరం హబ్సిగూడ డివిజన్లోని భాష్యం ప్రాథమిక పాఠశాల వెంకటరెడ్డి నగర్ వాళ్ళు ఏరియాలలో జెండా ఎగురవేసి అందరికి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు,

ఉత్తమ డిప్యూటీ తాసిల్దారుగా మంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న రాజు పటేల్

సంగారెడ్డి నారాయణ ఖేడ్ ఆగస్టు 15(నిజం చెపుతాం) నారాయణఖేడ్ డివిజన్లో రెవెన్యూ కార్యదర్శిగా గ్రామాల్లో పనిచేస్తూ కంచరంచలుగా ఎదుగుతూ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా ప్రమోషన్ పొంది ప్రజల మనల్ని పొంది అందరితో కలిసిపోయి పనిచేసిన వ్యక్తి రాజు పటేల్ కు ఉత్తమ డిప్యూటీ తాసిల్దారుగా ప్రశంస పత్రం రావడం పట్ల నారాయణఖేడ్ నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజలు ప్రజాప్రతినిధులు యువకులు అందరు సంతోషం వ్యక్తం చేస్తున్నారు సీనియర్ అసిస్టెంట్గా రెవెన్యూ ఇన్స్పెక్టర్గా పనిచేసిన ప్రాంతాల్లో ప్రజల సమస్యలను తెలుసుకొని వెనువెంటనే పరిష్కరించేందుకు కృషి చేసిన డిప్యూటీ తాసిల్దారుగా ప్రమోషన్లు పొంది నారాయణఖేడ్ తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న రాజు పటేల్ కు రాష్ట్ర మంత్రి దామర రాజనర్సింహ జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి చేతుల మీదుగా ప్రశంస పత్రం ఇవ్వడం పట్ల నారాయణఖేడ్ మండలంలోని అన్ని వర్గాల ప్రజలు మాజీ సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు రెవిన్యూ సిబ్బంది గ్రామ సేవకులు ఇతర ప్రజా ప్రతినిధులు అందరు సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి వ్యక్తికి జిల్లా అధికారులు గుర్తించండి పట్ల మరింత సేవలు అందించేందుకు సంతోషంతో ముందుకు వస్తారని ఆశిస్తున్నట్లు ఎల్లప్పుడు రాజు పటేల్ కు ప్రజల ఆశీస్సులు ప్రజాప్రతిని ఆశీస్సులు ఉంటాయని ఇదేవిధంగా ప్రజాసేవకుతంకితమై ముందుకు సాగాలని మనసారా కోరుకుంటున్నాను చెందిన ప్రజలు పేర్కొన్నారు

కార్మికుల సమస్యలపై సమరశీల పోరాటాలు :ఏఐటియుసి

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 ఏఐటీయూసీ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం లో పలు తీర్మానాలను ప్రవేశపెట్టడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీహరి మోష లు తెలిపారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి. అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేయాలి.కార్మికులందరికీ కనీస వేతనం 26000 ఇవ్వాలి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి.అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ యాజమాన్యాలు కార్మికుల జీతాలను బ్యాంకు ఖాతా ద్వారా చెల్లించాలి.బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డులో పెండింగ్ ఫైల్స్ ను తక్షణమే మంజూరు చేయాలి. హమాలీ కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.ఆటో కార్మికులందరికీ నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలి.ఎం.వి ఆక్ట్ 2019 నో రద్దుచేసి పాత విధానాన్ని అమలు చేయాలి.సెకండ్ ఏఎన్ఎం లను పర్మినెంట్ చేయాలి.మధ్యాహ్న భోజన పథకం ను ప్రవేట్ ఏజెన్సీలకు అప్పజెప్పడం రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలి.ఐసిడిఎస్ ను స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పడం ప్రభుత్వం విరమించుకోవాలి.ఆశాలకు ఫిక్స్డ్ వేతనం చెల్లించాలి.మున్సిపల్ కార్మికులకు పని భారం తగ్గించాలి పట్టణాల విస్తరణకు అనుగుణంగా కొత్తగా మున్సిపల్ కార్మికులను నియమించాలి.అన్ని ప్రభుత్వ స్కూళ్లలో స్వీపర్లను నియమించాలి ఉన్న స్వీపర్లకు కనీస వేతనం 26,000 అమలు చేయాలి.నూతన జిల్లా కమిటీ ఎన్నిక ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ సమక్షంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులుగా శ్రీహరి ప్రధాన కార్యదర్శిగా మోషఉప ప్రధాన కార్యదర్శిగా గోపాలకృష్ణ.సహాయ కార్యదర్శులుగా రఘు. లక్ష్మమ్మ. ఉపాధ్యక్షులుగా శ్రీరామ్. శ్యాసుందర్. కోశాధికారిగా భాస్కర్ మరో 17 మందిని జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

78వ స్వాతంత్ర దినోత్సవం సంబరాలు

భద్రాచలం ఆగస్టు 15 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుతః కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, రత్నం రమాకాంత్, అరికెల తిరుపతిరావు, చుక్కా సుధాకర్, తాళ్ల రవికుమార్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, దొడ్డిపట్ల కోటేష్, భీమవరపు వెంకటరెడ్డి, చెగొండి శ్రీనివాస్, గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, క్రాంతి కుమార్, గంగా భారతి, కేతినేని లలిత తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం ఆగస్టు 15 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారతీయ జనతా పార్టీ భద్రాచల మండల కమిటీ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవం సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. స్థానిక బస్టాండ్ సెంటర్లో జాతీయ జెండాను రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మ. ఎగురవేసే ఆనాటి మహా నాయకుల చరిత్ర బిజెపి నాయకులకు వివరించడం జరిగినది. ప్రతి ఒక్కరు కూడా దేశ ఐక్యత గురించి. దేశ అభివృద్ధి గురించి ధర్మం గురించి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్రావు. సీనియర్ నాయకులు నిడదవోలు నాగబాబు. మండల ప్రధాన కార్యదర్శి చెలుబోయిన వెంకన్న. ఓబీసీమోర్చాజిల్లాఉపాధ్యక్షులు.పి.సి.కేశవ.మండల ఉపాధ్యక్షులు. సూరత్ సుదర్శన్. యాసారపు నాగమణి. గడ్డం శ్రీహరి. ఓ బి సి మోర్చా నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు. యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్. జిల్లా కార్యదర్శి అన్నం హరీష్. యువ మోర్చా మండల అధ్యక్షులు అన్నం సాయి లక్ష్మణ్. మండల కార్యదర్శి. కనసానే శ్రీనివాస్. దురుసోజు పాండురంగా చారి. ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు. ముత్యాల చంద్రశేఖర్. గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్. యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్ కృష్ణ. ఒగిరాల సాయి ప్రసాద్. జజ్జాడ గిరీష్. అప్పలనాయుడు. అంజి బాలు. రమేష్. బిఎస్ నారాయణ. తదితరులు పాల్గొన్నారు.

తీజ్ పండుగ వేడుకల్లో పాల్గొన సీసీసీ సభ్యులు కే శ్రీనివాస్

సంగా రెడ్డి నారాయణ ఆగస్టు 15 (నిజం చెపుతాం) నారాయణాఖేడ్ నియోజకవర్గం నారాయణాఖేడ్ మండలము చప్తా కే గ్రామ అక్కాయి తండా గ్రామ పంచాయతీ లో గోర్ బంజారా ఆరాధ్య పండుగ అయినా తిజ్ వేడుకల్లో పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ పాల్గొని భవాని మతను దర్శించుకొవాడం జరిగింది .ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ మారుతీ నాయక్, సురేష్ నాయక్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు

భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడం మనందరి బాధ్యత

- మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు జెయం మిషేక్

దేవరకద్ర/కొత్తకోట ఆగస్ట్ 15 (నిజం న్యూస్)బీ భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడడం మనందరి బాధ్యతను మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు జెయం మిషేక్ అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 11 వ వార్డులో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు జేయం మిషేక్ 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని భారత జాతీయ త్రివర్ణ పతాకం అయిన ఇండియన్ నేషనల్ ఫ్లాగ్ ను ఓల్డ్ బీసీ హాస్టల్ ఆవరణలో ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం మతం జాతి వర్ణ విభేదాలు లేని.. విభిన్న రకాల మతాలు సంప్రదాయాల సర్వమత సమ్మేళనమే భారతదేశం అని పేర్కొంటారని అన్నారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్య పాలనలో భారతీయులు ఎన్నో మానప్రాణాలను కోల్పోయారని.. ఎందరో ప్రాణ త్యాగాలతో స్వేచ్ఛ స్వతంత్రాల ఉద్యమాలు చేసి భారత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అట్టి విలువలతో కూడిన స్వతంత్ర భారత దేశాన్ని కాపాడుకుంటూ ఒకరినొకరు గౌరవించుకుంటూ మంచి మానవత్వలతో కలుపుకొలుపుగా ఉండాలన్నారు. అనంతరం వార్డు ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు స్వీట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు జెయం మిషేక్ కాలనీవాసులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగుల పంపిణీ

- అమ్మ ఒడి అనాధాశ్రమంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు,

- ముఖ్య అతిథిగా పాల్గొన్న తుంగతుర్తి రవి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15,(నిజం న్యూస్)78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వాడవాడల ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోగల "అమ్మ ఒడి" అనాధ ఆశ్రమంలో హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పాల్గొని విద్యార్థులకు స్కూలు బ్యాగులు పంపిణీ చేశారు, అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ మానవసేవే, మాధవసేవ అని దృఢంగా నమ్మి ఎంతోమంది అనాధలకు ఆశ్రయం కల్పిస్తు అండగా నిలబడుతున్న అమ్మ ఒడి అనాధాశ్రమం నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని, అదేవిధంగా హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వారు అనేక సేవా కార్యక్రమాల నిర్వహించడం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు స్కూలు బ్యాగులు పంపిణీ చేయడం సంతోషకరమని ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్ సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానని తుంగతుర్తి రవి అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు,హెల్పింగ్ హాండ్స్ సంస్థ మెంబర్స్ ,మజ్జిగ బలరాం , ఆసర్ల బీరప్ప, చిందం భాస్కర్, వసూరి జంపన్న, వసూరి గిరి, సావిళ్ళ సురేష్, గిరీష్, భూష అశోక్,చిలుపురం ప్రవీణ్, బాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిందం శ్రీకాంత్ మరియు అమ్మ ఒడి అనాధాశ్రమం నిర్వాహకులు మోహన్, తదితరులు పాల్గొన్నారు.

స్వతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ స్వీట్స్ పంచిన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15,(నిజం న్యూస్)స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ మానవతా దృక్పథంతో అనాధాశ్రమాలలో ఉండే కొందరు పిల్లలకు అవసరమైన నోట్ బుక్స్ ఉచితంగా అందించాలని నిర్ణయం తీసుకున్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు రాచకొండ కమిషనరేట్ స్టోర్స్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ మేడిపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ ఆధ్వర్యంలో అమ్మ ఒడి అనాధాశ్రమంలో 45 మంది పిల్లలకు, ఎమ్మాన్యుయేల్ పిల్లల అనాధాశ్రమంలో 10 మంది పిల్లలకు నోట్ బుక్స్ స్వీట్ బాక్సులు పంపిణీ చేయడం జరిగింది.

అత్యుత్తమ సేవలు అందించిన 102 కెప్టెన్ సామల మధు కు కలెక్టర్ చేత ఉత్తమ అవార్డు అభినందనలు తెలియజేసిన పై అధికారులు

నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 15(నిజం న్యూస్) వరంగల్ జిల్లాలోని నర్సంపేట అమ్మ ఒడి 102 అంబులెన్స్ లో కెప్టెన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న సామల మధు రాష్ట్రంలో ఏ ఎంఐగ్రీన్ హెల్త్ సర్వీస్ లో నిర్వహించిన అత్యుత్తమ సేవలు అందించిన వారిని జిల్ల వ్యాప్తంగా సెలెక్ట్ చేయగా అందులో నర్సంపేట నుండి మధు సెలెక్ట్ అయ్యారు గురువారం అతనికి కలెక్టర్ ఉత్తమ పురస్కారం అందించారు.ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ మరియు వరంగల్ జిల్లా ఈ ఎం ఈ అదేవిధంగా తోటి కెప్టెన్ లు స్థానిక ప్రజలు స్థానిక నేతలు అభినందలు తెలిపారు.మునుముందు మంచి మంచి పనులు చేయాల్సిందిగా తెలియజేశారు.

కలెక్టర్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) ఆగస్టు15: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా భూపాలపల్లి జిల్లా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. స్వాతంత్ర సమరయోధులను ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలని పేర్కొన్నారు. స్వతంత్రం కోసం పోరాటాలు చేసిన వీరులను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

జాతీయ జెండా ఎగురవేసిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర

జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) ఆగస్టు15: భూపాలపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎంతో మంది త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వతంత్ర వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. అనంతరం స్వాతంత్ర్య ఉద్యమంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కృతజ్ఞతలు తెలిపారు. ఆ మహనీయులను స్మరించుకోవాలని గుర్తు చేశారు. భూపాలపల్లి జిల్లానుంచి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులను నేడు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో విశిష్ఠ అతిథి వీరయ్య, కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు ఉన్నారు.

ఉత్తమ 108 ఎగ్జిక్యూటివ్ ఉద్యోగిగా అవార్డు అందుకున్నబత్తిని మహేష్

మహబూబాబాద్ బ్యూరో ఆగష్టు15(నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా 108 ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ బత్తిని మహేష్ ఉత్తమ ఉద్యోగి అవార్డును గురువారం అందుకున్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ప్రభుత్వ చీఫ్ విప్ డా. రామచంద్రు నాయక్, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ లు మహేష్ కు ప్రశంసా పత్రాన్ని అందించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు అవార్డు అందుకోవడం పట్ల మహేష్ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ఎస్పీ కిరణ్ ఖరే

జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) ఆగస్ట్ 15: జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరె మాట్లాడుతు.. స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మరణీయమని, వారి త్యాగాలను ఎప్పటికీ మరువలేమని, అలాగే సమరయోధుల త్యాగాలతో ఏర్పడ్డ దేశంలో నేడు ప్రజలు ప్రశాంతత కల్గిన జీవనం గడుపుతున్నారని భూపాలపల్లి జిల్లా ఎస్పీకిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సాయుధపోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మాతృ భూమి కోసం ఎందరో మహనీయులు తమ జీవితాలను త్యాగం చేశారన్నారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఒక పండుగలా జరుపుకోవడం చాలా సంతోషకరమన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

రామగుండం ఆగస్టు 15, నిజం న్యూస్. స్థానిక గోదావరిఖని పట్టణంలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మొదటగా భరతమాత చిత్ర పటానికి పూలమాల వేసి, భారత జాతీయ జెండా ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్యోద్యమంలో అనేక మంది ప్రాణ త్యాగాలు చేశారని, బ్రిటీష్ వారిని భారతదేశం నుండి తరిమి కొట్టి భారతీయులకు స్వాతంత్ర్య ఫలాలు అందించిన మహనీయులను ఈరోజు ప్రజలందరూ స్మరించుకోవాలని, భారత స్వాతంత్ర్య సమరయోధులందరీ విగ్రహాలను రామగుండం కార్పోరేషన్ ఏరియాలో ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్" చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర, నాయకులు చెన్నూరి నాగరాజు, బలరాం రెడ్డి, సయ్యద్ ముజాహిద్, గుళ్లపల్లి రాజు, రాంరెడ్డి, భాస్కర్, సదానందం గౌడ్, జీవన్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రామగుండం ఆగస్టు 15, నిజం న్యూస్. స్వాతంత్ర్య సమర యోధుల

ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ స%శీ%బరాలలో భాగంగా గురువారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో జాతీయ పతాకాన్నిఆవిష్కరించారు .ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండు దశాబ్దాల కాలంలో రామగుండం నగరంలో జరిగిన అభివృద్ధి తో పోలిస్తే ఈ నాలుగేళ్ల కాలంలో రెట్టింపు అభివృద్ధి చేశామని అన్నారు. రామగుండం,ఎం ఎల్ ఎ.ఎం.ఎస్ .రాజ్ ఠాకూర్ ,మంత్రి వర్యులు శ్రీదర్ బాబు సహకారంతో రామగుండం నగర అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరవుతున్నాయని అన్నారు. ఎం,ఎల్ ఎ చొరవతో .. మంజూరైన రూ 32 కోట్ల తో లక్ష్మీ నగర్ లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. టియుఎఫ్ఐడిసి, రూ 100 కోట్లతో పనులు ప్రారంభమవుతున్నాయని అన్నారు. అభివృద్ధిలో భాగస్వాములవుతున్న పాలక వర్గ సభ్యులు, అధికారులు ,సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. దేశాభివృద్ధి లో పాలు పంచుకొని స్వాతంత్ర్య సమర యోధుల ఆశయాలను నెరవేర్చడం ప్రతి ఒక్కరి భాధ్యతని అన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బాల రాజ్ కుమార్ , నాయకులు తానిపర్తి గోపాల రావు,కల్వల సంజీవ్,నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు , అసిస్టెంట్ కమిషనర్ రాయలి%శీ%గు, ఇ ఇ రామన్ , నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15,(నిజం న్యూస్). 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నోముల రవీందర్ ,వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న , డి ఈ ఉపేందర్, ప్లోర్ లీడర్లు చిట్యాల జనార్ధన్, సూర్ణపు సోమయ్య , వార్డు కౌన్సిలర్లు ఎడ్ల వేణుమాధవ్ , యాళ్ల పుష్పలత , పోతరాజు రాజు , మార్నేని శ్రీదేవి రఘు , దండెబోయిన వెంకన్న , సలీం , భూక్య శ్రీను , బత్తుల సరస్వతి , బానోత్ పద్మ , విజయమ్మ , భూక్య సునీత రవి , బోనగిరి గంగాధర్ , కోడి శ్రీనివాస్ , కర్పూరపు గోపి , షేక్ ఖలీల్ , జాటోత్ రంగ్య , కో అప్షన్ సభ్యులు నిమ్మల శ్రీనివాస్ , మేనేజర్ శ్రీధర్ , ఏ ఈ లు సురేష్ , కుమార్ ,టి పి ఎస్ ప్రవీణ్ , సానిటరీ ఇన్స్పెక్టర్ కరుణాకర్ , ఇంచార్జ్ రాజేష్ , మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, ఆగస్టు 15,(నిజం న్యూస్) 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఉదయం 08.00 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయం మహబూబాబాద్ నందు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్, జాతీయ జెండాను ఎగరవేసి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సిబ్బందికి, జిల్లా ప్రజలకు 78వ స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలియచేశారు. మాతృ భూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసి బ్రిటిష్ వారితో పోరాడి, మనకు సమకూర్చి పెట్టిన ఈ స్వాతంత్ర్య భారత్ నేటితో 77 వసంతాలను పూర్తి చేసుకుందని, ఈ సందర్భంగా ఆ మహానీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బానిస సంకెళ్ళు తెంచుకొని సాధించుకున్న ఈ స్వాతంత్ర్య భారతాన్ని, రాజ్యాంగాన్ని కొన్ని శక్తులు విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని, వారి నుండి మన దేశాన్ని కాపాడాల్సిన భాధ్యత మనందరిపై ఉందని, పోలీసులుగా మన పాత్ర చాలా కీలకం అన్నారు.అనంతరం అధికారులకు సిబ్బందికి పోలీస్ సేవ పతకాలు అందించారు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15,(నిజం న్యూస్)

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్.అనంతరం స్వాతంత్ర సమరయోధులకు ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ , జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ,జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రామగుండం ఆగస్టు 15, నిజం న్యూస్ రామగుండం నియోజకవర్గం కార్పొరేషన్ పరిధిలో 38 డివిజన్ ఇంద్ర నగర్ ఆటో సంఘం స్వతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేకల పోషం, 38వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రామగుండం ఆగస్టు 15, నిజం న్యూస్. రామగుండం పారిశ్రామిక

కేంద్రంలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నీ, గోదావరిఖని వన్ టౌన్, టూ టౌన్, ఎన్ టి పి సి, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో.. మరియు, కమిషనరేట్ లో.. ఘనంగా78వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అన్ని స్టేషన్లలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గీతాలాపన చేసి, స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు15(నిజం న్యూస్) 78వ స్వాతంత్ర

దినోత్సవం సందర్భంగా కొత్తగూడ పి హెచ్ సి లో జెండా ఆవిష్కరణ చేసిన డాక్టర్ శివ ప్రసాద్ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ స్టాఫ్ నర్సు, ఏ ఎన్ ఎం, ఆశా లను ఉద్దేశించి వారు మాట్లాడుతూ అనారోగ్యం తో బాధ పడుతున్న వారికీ బాసటగా నిలిచి సేవ చేయాలని ఈ శ్రావణమాసంలో కూడా ఇదే ఉత్సాహం తో కష్టపడి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఉత్తమ ఉద్యోగులకు బహుమతులు, మేమె %శీ%టోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైసర్, స్టాఫ్ నర్స్, ఏ ఎన్ ఎం లు, హెల్త్ అసిస్టెంట్ లు, ఆశా లు పాల్గొన్నారు.

78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జాతీయ జెండా ఎగరవేసిన ప్రభుత్వ విప్ డాక్టర్ రామ్ చందర్ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు15,(నిజం న్యూస్) 78 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన వేడుకలలో జాతీయ జెండా ఎగరవేసిన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రాంచందర్ నాయక్, పాల్గొన్న మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ , జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామనాథన్ కేకన్, అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో,డేవిడ్, తదితరులు అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, కెజీవిబి మహబూబాబాద్, గూడూర్, జడ్పీహెచ్ఎస్, చెర్లపాలెం, మహబూబాబాద్, టీజిఎస్ఆర్ఎస్ , తదితర పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు.విద్యా శాఖ, వైద్య ఆరోగ్యశాఖ,(108, 102,) వాహనాలు, మహిళా శిశు సంక్షేమ శాఖ , బాల రక్ష, 181, వాహనాలు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, వ్యవసాయ ఉద్యాన శాఖ, రోడ్డు రవాణా సంస్థ, శకటాల ప్రదర్శన, పోలీస్, హర్టికల్చర్ సెరికల్చర్, వ్యవసాయ, మహిళ శిశు సంక్షేమ, డి ఆర్ డి ఏ, పశుసంవర్ధక శాఖ, సంక్షేమ శాఖలు, గిరిజన శాఖ, సివిల్ సప్లై, ఎక్సై జ్ , మిషన్ భగీరథ, మత్స్యశాఖ, వైద్య ఆరోగ్యశాఖలు స్టాల్స్ (ఎగ్జిబిషన్స్) ఏర్పాటు చేశారు.ఉత్తమ ఉద్యోగులు, ఇంటింటా ఇన్నోవేటర్స్, సాంస్కృతిక ప్రదర్శనలకు , పదవ తరగతి 100% ఉత్తీర్ణత సాధించిన (11) మంది విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి, స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు.అంతకుముందు%శ్రీ% జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జాతీయజెండాఆవిష్కరించారు,ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారిణి అలివేలు, జిల్లా స్థాయి అధికారులు, అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

అమరుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర దినోత్సవం భూక్య గోపాల్ నాయక్

చెన్నారావుపేట్ రిపోర్టర్ ఆగష్టు 15(నిజం న్యూస్) అమరుల త్యాగాల ఫలితమే ప్రతి ఏటా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అన్నారు..ఈ రోజు చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యలయం వద్ద 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు మనందరికీ శుభ పర్వదినం మన దేశ అస్థిత్వాన్ని ఆత్మ గౌరవాన్ని మువ్వన్నెల జెండాగా సగర్వంగా ఎగరేసిన ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు అని అన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్య గౌడ్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మెగిలి వెంకటరెడ్డి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి 100 యాకయ్య గౌడ్ మాజీ ఎంపీపీ కేతిరి వీరారెడ్డి కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాదు మధుసూదన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్ మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి నాయకులు బొంత శ్రీను మాజీ

సర్పంచ్ తూటి పావని రమేష్ మాజీ ఎంపీటీసీ ఆవుల రాములు ఈర్యా నాయక్ జక్క వెంకన్న కుండే కుమారస్వామి నను మాస వీరస్వామి తోట రాము చిట్టె రవి ప్రతాప్ రెడ్డి మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ మాజీ ఎంపీటీసీ ధోని కమలమ్మ మాజీ ఉప సర్పంచ్ మండల నరసింహులు ధన్సింగ్ చేవ్వ వెంకన్న చిట్టి లింగయ్య బొంత సారయ్య మోహన్ రెడ్డి యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కందిక ప్రవీణ్ కుమార్ గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్క విజయ్ మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఫయాజ్ యువజన కాంగ్రెస్ నాయకులు వనపర్తి శోభన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

ఘనంగా పుట్టినరోజు వేడుకలు...

నర్సింహులపేట ఆగస్ట్ 15 (నిజం న్యూస్): ఉమ్మడి ఖమ్మం జిల్లా గ్రానైట్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బండారు మధు పుట్టినరోజు వేడుకలు నర్సింహులపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బండారు మధు అభిమానులు నిరు పేదలకు బెడ్ షీట్స్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జై గౌడ సంఘము జాతీయ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, ఉమేష్, రాకేష్, శ్రీకాంత్ గౌడ సంఘము నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

కురవి,నిజం చెబుతాం,ఆగస్టు,15: కురవి మండలంలోని బలపల ప్రాథమిక పాఠశాలలో 78వ,స్వతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ స్వాతంత్ర సమరయోధుల,పుర ప్రముఖుల సమక్షంలో,స్వతంత్ర వీరుల వేషధారణ వేసి దేశభక్తి నినాదాలతో బలపాల వీధులలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తేలు కుంట్ల సునీత,ప్రధాన ఉపాధ్యాయులు,గోరంట్ల వినోద్ కుమార్,మమతా జ్యోతి లు పాల్గొన్నారు.

కురవి,నిజంచెపుతాం,ఆగస్టు, 15: గురువారం మండలం కేంద్రం లోని 78వ,స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కేఎంపిఎఫ్ఏ,ఫౌండర్ మరియు బిలీవర్స్ ఈస్టర్న్ చర్చి కురవి స్థానిక సంఘ కాపరియైన కృపానందం అయ్యగారు దేశ ప్రజలకు భౌతికమైన స్వాతంత్రం కొరకు త్యాగాలు చేసిన ఫ్రీడమ్ ఫైటర్స్ గురించి వివరిస్తూ,ఆధ్యాత్మిక జీవితంలో కూడా స్వాతంత్రం ఎంతో ప్రాముఖ్యమైనదని ఇట్టి ఆధ్యాత్మిక స్వాతంత్రం కేవలం ప్రభుయైన యేసుక్రీస్తు ద్వారానే కలుగుతుందని,పరిశుద్ధ లేఖనాలతో వివరిస్తూ పట్టణ,మండల,జిల్లా,రాష్ట్ర,దేశ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ,ప్రజలందరూ శాంతి సమాధానం సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రార్థించారు.

ఘనంగా 78వ స్వతంత్ర దినోత్సవం

- రెపరెపలాడిన ముప్వన్నెల జెండా

మహాదేవపూర్ (భూపాలపల్లి) ఆగస్టు15 (నిజం చెపుతాం న్యూస్)మహాదేవపూర్ మండలంలోని గ్రామాలలో స్వాతంత్ర దినోత్సవాన్ని కన్నుల పండగగా జరుపుకోవడం జరిగింది. మండలంలోని సూరారం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రత్యేక అధికారి ఎ. ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ నిషేధము, స్టీలు వాడకంపై వస్తువుల ప్రదర్శన చేయడం జరిగినది. దీనిపై అవగాహన కల్పించడం జరిగినది. మరియు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు హెడ్మాస్టర్ పురుషోత్తం రెడ్డి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం పిల్లలకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. గ్రామంలోని లిటిల్ చాలెంజర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు స్కూల్ కరస్పాండెంట్ మంజుల స్కూల్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా సూరారం గ్రామంలోని చౌరస్తాలో పుర ప్రముఖులు, గ్రామస్తులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మహబూబాబాద్ జిల్లా, గార్ల, ఆగస్టు 15, నిజం న్యూస్:- గార్ల నివాసి ఎన్నో సామాజిక సేవలు అందిస్తున్న, అన్నం శీనన్నతో గార్ల నిర్మల్ స్కూల్లో ఆగస్టు 15న స్వాతంత్ర జెండా ఎగరవేయడం, తనకు తన జన్మస్థలంలో అందులో నిర్మల స్కూల్ లాంటి స్కూల్లో జెండా ఎగరవేయడం తన అదృష్టమని అన్న%శీ% శ్రీనివాస్ తెలిపారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల టాపర్ గా నిలిచిన కాల తమన్నా జైనుకు 8000/- రూపాయల నగదు బహుమతి నీ ప్రకటించిన పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జీన్సీ, కరస్పాండెంట్ సిస్టర్ మెర్సి సిస్టర్ జెర్లిన్, అన్నం ఫౌండేషన్ శీనన్నతో బహుమతుల ప్రధానం చేశారు. నిర్మల్ స్కూల్ నందు ఆగస్టు 15 సందర్భంగా విద్యార్థులచే నృత్యాలు, అలంకరించే ఆలోచింపజేసే ఎన్నో కార్యక్రమాలు అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మల్ స్కూల్ స్టాఫ్ మరియు పాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో ఆదర్శంగా నిలిచిన యువత

- పాఠశాలకు ప్రొజెక్టర్, కంప్యూటర్ బహుకరణ:

తంగళ్లపల్లి, ఆగస్టు15, (నిజం చెపుతాం)తంగళ్లపల్లి మండలం సారంపల్లిలో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించు కొని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బాల్యంలో విద్య నేర్పిన ఆనాటి పిల్లలు నేటి యువకులై ఎవరో వచ్చి ఏదో చేస్తారని కాకుండా నేటి పౌరులుగా ఏర్పడి, గ్రామంలోని కొందరు యువకులు భావి తరాలకు బాసటగా నిలిచే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు, తమకు విద్య నేర్పిన పాఠశాలకు తమ వంతు సహాయంగా ఎదో చేయలనే తపనతో ప్రొజెక్టర్ ను, కంప్యూటర్ ను బహుకరించి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ కొయ్యడ రమేష్, కెనరా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న గుగ్గిళ్ళ రమేష్ లు ప్రొజెక్టర్, కంప్యూటర్‌కు ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సుల్తాన్ ఎల్లయ్య, యువకులు సుంకటి రమేష్, గాదం సురేష్, తోకల కరుణాకర్, ఆర్ రమేష్, గుగ్గిల రాము, గ్రామ యూత్ సభ్యులు, ఉపాధ్యాయులు తధితరులు పాల్గొన్నారు. వీటిని బహుకరించిన గ్రామ యువతకు స్కూల్ పిల్లలు, స్కూల్ యాజమాన్యం, గ్రామ ప్రజలు, మాజీ సర్పంచ్, కొయ్యడ రమేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు15, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మున్సిపల్ పక్క సంధిలో లేబర్ అడ్డాలో 78వ స్వాతంత్ర దినోత్సవం పురష్కరించుకొని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అక్కెనపెల్లి భాస్కర్ జెండా ఆవిష్కరించి భవన నిర్మాణ కార్మికులు జెండా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, పట్టణ అధ్యక్షుడు ఏదునూరి ప్రశాంత్, కార్యదర్శి, అక్కెనపెళ్ళి మల్లేష్, నవీన్, వికాస్, ప్రసాద్, రాజయ్య, బసిర్, సబిర్, సురేష్, గణేష్, నాగరాజ్, రమేష్, ఇలియాస్, మల్లేష్, నర్సింలు, మల్లారెడ్డి, నవీన్, బాబు, శంకర్, కనుకయ్య, గోపాల్, శివ, ఎల్లయ్య, దాదాపు 130 మంది కార్మికులు పాల్గొన్నారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

చందుర్తి ఆగస్టు 15(నిజం న్యూస్): 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పునస్కరించుకొని చందుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌక్ వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారుప్రజలకు 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలుఆనాడు స్వతంత్రం సిద్ధించడానికి తెల్ల దొరల కు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయులను స్మరించుకుంటూ నేడు స్వతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నాం..కుల మత రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాలు ఏకమై దేశాన్ని ముందుకు తీసుకుపోయే క్రమంలో ఆనాడు పోరాటం చేసిన మహనీయుల స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయ సాధనకై పాటుపడదాం.ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం కోసం పాటుపడతాం..గతంలో జిల్లా పరిషత్ సభ్యునిగా ఉన్ననాటి నుండి నేటి వరకు చందుర్తి మండల కేంద్రంలో జాతీయ జెండా ఆవిష్కరించడం ఆనవాయితీగా వస్తుంది..ప్రజల ఆశీస్సులతో రాజకీయంగా ఒక్కోమెంటు ఎక్కుతూ నేడు జిల్లా కేంద్రంలో జాతీయ జెండా ఆవిష్కరించడాం జరుగుతుంది..రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిన ప్రజలకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలుస్వాతంత్ర ఫలాలను అన్ని వర్గాలకు అందేలా చూస్తూ రాబోవు రోజుల్లో మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తా సంక్షేమ అభివృద్ధి రెండు కళ్ళల కొనసాగిస్తా...

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

శేరిలింగంపల్లి, 15 ఆగష్టు (నిజాం చెపుతాం) :- శేరిలింగంపల్లి జనసేన పార్టీ నియోజక వర్గ ఇంఛార్జి డాక్టర్ మాధవ రెడ్డి ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభకాంక్షలు తెలియచేశారు, మన దేశం యువకులతో నిండిన భారతదేశం దేశ యువత రాజకీయాలలో ప్రముఖ పాత్ర పోషించాలని ఎన్నో రంగాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్న యువత కొనియాడుతూ ఒలంపిక్ క్రీడల్లో పతకవిజేతలకు అభినందనలు తెలియచేసారు , ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వివిధ డివిజన్ అధ్యక్షులు కోఆర్డినేటర్లు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

శేరిలింగంపల్లి, 15 ఆగష్టు (నిజాం చెపుతాం) :-

శేరిలింగంపల్లి నియోజకవర్గం నల్లగొండలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు అరేబియన్ మండి యాజమాన్యంతో కలిసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెండాను ఎగరవేశారు.అరేబియన్ మండి ఓనర్ ముక్రమ్ మాట్లాడుతూ,స్వాతంత్ర దినోత్సవ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఐకమత్యంగా ఉండాలని కోరారు. స్వాతంత్రం వచ్చి ఎన్ని సంవత్సరాలు అవుతున్న గాని మన భారత దేశంలో మహిళలకు రక్షణ కల్పించలేకపోతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అబ్దుల్ బషీర్, మహమ్మద్ గఫూర్,కాటా నరసింహులు గౌడ్, మహమ్మద్ ముక్రం, శ్రీకాంత్ యాదవ్, కలం, మూవీణ్ అన్సారి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నందిగామ,15 ఆగస్టు(నిజం చెప్పుతాం నితిన్) నందిగామ మండల వెంకమ్మగూడ గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్ గుండాల సాములయ్య ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభకాంక్షలు తెలియచేశారు,

శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్యూ హఫీజ్ పేట్ ప్రేమ్ నగర్ లో 15ఆగస్టు గురువారము (నిజం చెపుతాం న్యూస్)ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి హైదరాబాద్ చైర్మన్

మహమ్మద్ బషీరుద్దీన్ మరియు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథి మియాపూర్ సీఐ దుర్గారాం ప్రసాద్ పాల్గొని జాతీయ జెండా ఎగరవేసి ఎంతో ఘనంగా 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు చైర్మన్ మొహమ్మద్ బషీరుద్దీన్ మాట్లాడుతూ అందరికి78 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మాతృభూమి కోసం తమ ధన,మాన,ప్రాణాలను త్యాగం చేసిన వారందరో మహానుభావులు అందరికీ వందనాలు,మన దేశంలో అందరూ ఐక్యమత్యంతో ఉండాలని కోరారుఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌస్ ఉద్దీన్ కార్యదర్శి లింగంపల్లి, మహమ్మద్ ఫహీమ్, చాంద్ పాషా, బి. గోపాల్ నాయక్,మహమ్మద్ సిరాజ్, జనీ, సాజిద్ , మోయిన్, షేక్ కాజా పాషా, సాయి రామా స్కూల్ ఉపాధ్యాయులు సత్యనారాయణ గుప్తా, యాదగిరి గుప్తా, స్కూల్ విద్యార్థులు మరియు అధిక సంఖ్యలో బస్తీ వాళ్లు పాల్గొన్నారు

మహేశ్వరం నియోజకవర్గంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మహేశ్వరం, ఆగస్టు 15 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం మండలం కేంద్రం తో పాటు తుక్కుగూడ మహేశ్వరం నియోజకవర్గంలో గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఆయా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా జరుపుకున్నారు. మహేశ్వరం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో శైలజ రెడ్డి, సహకార బ్యాంక్ కార్యాలయం వద్ద చైర్మన్ మంచే పాండు యాదవ్, పోలీస్ స్టేషన్ వద్ద సిఐ వెంకటేశ్వర్లు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సభ రిజిస్ట్రార్ శ్రీకాంత్ రెడ్డి, తుక్కుగూడ మున్సిపాలిటీ వద్ద చైర్మన్ కంటేకార్ మధుమోహన్, టీకేఆర్ కళాశాల వద్ద చైర్మన్ తీగల కృష్ణారెడ్డి తదితరులు జాతీయ జెండాలను ఎగురవేశారు.

జిల్లా దివ్యాంగ సమితి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు15, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లాలో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా దివ్యాంగ సమితి ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా దివ్యాంగులు కలెక్టరేట్ నుండి బైక్ ర్యాలీ నిర్వహించి రైతు మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు అక్కడే అధ్యక్షుడు మాదాసు రాజేష్ జాతీయ పతాకం ఎగరవేశారు ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజేష్ మాట్లాడుతూ, 2018 నుండి తమకు జిల్లా దివ్యాంగుల భవనము నిర్మిస్తామని చెప్పి గత ప్రభుత్వం మోసం చేసిందని ఎన్నో కుల సంఘాలకు భవనాలు నిర్మించరని మమ్మల్ని పట్టించుకునే వారు లేరని, నెలవారి సమావేశం నిర్వహించడం కోసం ఏ చెట్టు క్రింద కూర్చోవాల్సి వస్తుందని, చాలా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఈ ప్రభుత్వము అయినా మా బాధను అర్థం చేసుకొని మాకు ఒక జిల్లా భవనము నిర్మించాలని ప్రభుత్వ పెద్దలను కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దివ్యంగా నాయకులు మామిడాల నరేష్, మంగళారపు రాజేంద్రర్, గోగికార్ రాము, వినయ్, గాజర్ల రవి, మన్మోహన్, హరి ప్రసాద్, బాలచందర్, ఎలగందుల రాజు, సాయి, మల్యాల ప్రశాంత్, రవి, రంగు లక్ష్మి, పరుశరాములు, శ్రీధర్, దివ్యాంగులు పాల్గొన్నారు.

జిల్లా ఆటో యునియన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్ట్ 15, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా ఆటో యూనిట్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెంకటాపూర్ టూ సిరిసిల్ల ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎండి షాకీర్, గౌరవ అధ్యక్షుడు బొల్లి రామ్మోహన్, ఉపాధ్యక్షుడు పంతంగి దేవరాజు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి జాగీరి అమాజయ్, క్యాషియర్ డి రాజు, రచయిత కంకణాల ప్రశాంత్, తధితరులు పల్గొన్నారు.

నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

తంగళ్లపల్లి, ఆగస్టు15, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్లపల్లి మండలం కేంద్రంలో 78వ స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకొని నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ హమీద్ జాతీయ పథాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జావీద్, జిల్లా అడ్వైజర్ జిల్లా నవీన్ పంతులు, జిల్లా ఉమెన్ వింగ్ అధ్యక్షురాలు ఎండి షహేద బేగం,, ఉపాధ్యక్షురాలు బండి భాగ్య, ఉమెన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నస్రీన్ బేగం, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తంగళ్లపల్లి, ఆగస్ట్ 15, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలో గల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్యర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజా ప్రతినిధుల పాల్గొని ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఎగుర వేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ జేటోనీ ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టి నాయకులు, మహిళలు ప్రజలు, తధితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాను ఆవిష్కరించిన చెర్మెన్ బండి దేవదాస్ గౌడ్

రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్15, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్లలో, సిరిసిల్ల ప్యాక్స్ కార్యాలయ ఆవరణలో 78 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జండా ఆవిష్కరించిన చెర్మెన్ బండి దేవదాస్ గౌడ్, ఈ కార్యక్రమంలో భాగంగా వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి, డైరెక్టర్స్ వెన్నమనేని శ్రీధర్ రావు, బండి దేవేందర్ యాదవ్, పన్యాల ప్రమీల, బైరి ప్రభాకర్, సిఇఓ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మెదక్ జిల్లాకు గద్దర్ జిల్లాగా నామకరణం చేయాలి

- అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు జేబీ రాజు.

- గద్దర్ అభిమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీఎల్ యాదగిరి.

మహేశ్వరం, ఆగస్టు 15 నిజం, న్యూస్ ప్రతినిధి:మెదక్ జిల్లాకు గద్దర్ జిల్లాగా నామకరణం చేయాలని అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు జేబీ రాజు, గద్దర్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిఎల్ యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రవీంద్రభారతి హైదరాబాద్ లో జరిగిన విశ్వజన ప్రజల గాయకుడు, పాటల ప్రవక్త, అమరుడు,మహా కవి, గద్దరన్న (యాదిలో) ప్రథమ వర్ధంతి సభలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, బట్టి విక్రమార్క మాట్లాడుతు గద్దర్ స్మృతి వనం కోసం ఒక ఎకర%శీ% ల్యాండ్ నెక్లే స్ రోడ్డులో ఇస్తాం అని ప్రకటించడాని స్వాగతిస్తున్నట్లు వారు వెల్లడించారు. అలాగే గద్దర్ ఫౌండేషన్ కు మూడు కోట్ల రూపాయ లు గద్దర్ మ్యూజియం, బుక్స్, సాహిత్యం, ప్రింట్ చేయడ%శీ% కోసం కేటాయించడాన్ని వర్షం వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు. తెలంగాణలో గద్దర్ పాత్ర లేనిది ఊహించలేనిదని వారు అన్నారు. సబ్బండ వర్గాల గొంతుకగా కోట్లాది ప్రజల ఆయన తన ఆట,పాట, మాటల ద్వారా పేద ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నాడని వారు పేర్కొన్నారు. గద్దర్ లేనిదే ఉద్యమాలు లేవు గద్దర్ లేనిదే తెలంగాణ లేదని వారు అన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్ బండ్ పై గద్దర్ నిలువెత్తు విగ్రహాన్ని నెలకొల్పాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ప్రభుత్వం గద్దర్ యొక్క పోరాటం, అయన త్యాగాన్ని గుర్తించి ప్రభుత్వం ముందుకు రావడానికి స్వాగతిస్తున్నామని వారు తెలిపారు. గద్దర్ అభిమాన సంఘం నాయకుడు బంటు వేంకటేష్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం అధ్య క్షుడు ఏ. అవిలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జండా వందనం...

గండిపేట్, ఆగస్టు 15 (నిజం చెపుతాం): ఆనాడు స్వాతంత్ర సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేయడంతోనే నేడు దేశవ్యాప్తంగా ప్రజలు స్వాతంత్ర్య వేడుకలు నిర్వహిస్తున్నారని రాహుస్ అకాడమీ చైర్మన్ మహేందర్ అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని వాడవాడలో జెండా వందనం కార్యక్రమంలో భాగంగా రావుస్ అకాడమీలో గురువారం ఉదయం త్రివర్ణ పతాకాన్ని ఆయన ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ ఎంచుకున్న శాంతి మార్గంలోనే నేడు యువత నడుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మహనీయుల చరిత్రను, త్యాగాలను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సదానంద్ ప్రసాద్ తివారి, అభిరామ్ తివారి తదితరులు పాల్గొన్నారు. కాగా నైన్ టూ గొల్లబస్తీ, గాంధీ చౌరస్తాలో బిజెపి గోల్కొండ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎస్సీ మోర్చా కార్వాన్ ఇన్చార్జి పూర్ణ చందర్ రావు జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన ఆ మహానుభావులను జాతీ ఏనాడు మరువబోదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ నియోజకవర్గం బిజెపి పార్టీ కన్వీనర్ ఆకుల గోవర్ధన్ రావు, లంగర్ హౌస్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సంజయ్ కుమార్, శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

అనాధలకు అండగా నిలిచిన మహేశ్వరం ముస్లిం సొసైటీ నాయకులు

మహేశ్వరం, ఆగస్టు 15 నిజం, న్యూస్ ప్రతినిధి: ప్రేమ జాలి అది అందరికీ సాధ్యం కాదు. అది కొంతమందికే ప్రేమ అనురాగాలు ఆప్యాయతలు ఉంటాయి. దానికి నిదర్శనం మహేశ్వరం ముస్లిం సొసైటీ నాయకులు. వివరాలలోకి వెళ్తే గత ఆరు ఐదేళ్ల నుండి పొట్టకూటి కోసం మహేశ్వరంలో రోజు కూలీ చేసుకుంటూ ఒక కుటుంబం కర్ణాటక నుండి వలస వచ్చి నివాసం ఉంటున్నారు. గత ఆరు నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతూ భీమారాయ భార్య శాంతాబాయి గురువారం చనిపోవడంతో మహేశ్వరం ముస్లిం సొసైటీ నాయకులు ఆ కుటుంబాన్ని అక్కున చేర్చుకొని పదిహేను వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేసి అంబులెన్స్ లో కర్ణాటకలో ని వారి సొంత నివాసానికి తరలించారు. ఒక పేద కుటుంబానికి అండగా నిలిచిన ముస్లిం సొసైటీ నాయకులను పలువురు అభినందించారు.

ఉత్తమ సేవా పత్రం అందుకున్న కమీషనర్ వెంకటరామ్

మహేశ్వరం, ఆగస్టు 15 నిజం, న్యూస్ ప్రతినిధి: తుక్కుగూడ మున్సిపాలిటీలో అత్యుత్తమ సేవలను అందించిన కమిషనర్ వెంకట రామ్ కు జిల్లా కలెక్టర్ శశాంక చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటరామ్ మాట్లాడుతూ.. తుక్కుగూడ మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తానని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్ అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం వేళా.. రిటైర్డ్ ఉపాధ్యాయుడి ఔదార్యం..

- తాను చదువు చెప్పిన పాఠశాలకు ఆర్ అంజయ్య గౌడ్ రూ.లక్ష విరాళం

చేవెళ్ల, ఆగస్టు 15 (నిజం న్యూస్) :78 వ స్వాతంత్ర్య దినోత్సవం రోజున రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆ గ్రామ రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఆర్ అంజయ్య గౌడ్ రూ.లక్ష విరాళం అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ఆ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. అనంతరం పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహకారంగా ప్రధానోపాధ్యాయులు రామారావుకు రూ.లక్ష మొత్తాన్ని అందజేశారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఆర్ అంజయ్య గౌడ్ మాట్లాడుతూ.. బాల్యంలో తాను చదువుకున్న, ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా డిప్యూటేషన్ పై ఒక సంవత్సరం కాలం పాటు పనిచేసిన పాఠశాల అభివృద్ధికి ఈ మొత్తాన్ని విరాళంగా ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామస్తులు పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలన్నారు. ప్రభుత్వ బడులను కాపాడేందుకు రిటైర్డ్ టీచర్లతో పాటు, నాయకులు, గ్రామస్తులు కూడా ఏకమై ముందుకు వస్తే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. అలాగే పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉచిత విద్య లభిస్తుంన్నారు. ప్రైవేట్ పాఠశాలలో చేర్పించి తల్లిదండ్రులు తమ పిల్లలను అప్పులు చేసి చదివించాల్సిన పరిస్థితి ఉండదన్నారు. మున్ముందు కూడా పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు మాట్లాడుతూ.. రిటైర్ ఉపాధ్యాయులు ఆర్ అంజయ్య గౌడ్ పాఠశాల అభివృద్ధికి లక్ష రూపాయలు సహకరం అందించడం అభినందనీయమన్నారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు నడికుడ అంజన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కావాలి వెంకటేష్ బాబులు కూడా పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారాలను అందించడం, మున్ముందు అంజన్ గౌడ్ పాఠశాల అభివృద్ధి కోసం పోడియంను, పాఠశాల క్లీనింగ్ కు సంబంధించిన వాటిని ఏర్పాటు చేస్తామని, వెంకటేష్ బాబు పాఠశాలకు విద్యావలంటీరును ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. అదేవిధంగా గ్రామ వాస్తవ్యులు ఆవుల శ్రావణ్ కుమార్ విద్యార్థులందరికీ షూ, సాక్స్ ఇప్పించి తన ఔదార్యం చాటడం అభినందనీయమని అన్నారు. అదేవిధంగా పాఠశాల అభివృద్ధి కోసం జుట్టు సుధాకర్ చేస్తున్న సేవలు మరువలేనివని, తన కృషి అభినందనీయమని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆర్ అంజయ్య గౌడ్, అంజన్ గౌడ్, వెంకటేష్ బాబు, జుట్టు సుధాకర్ లకు శాలువాలు కప్పి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి రూ.లక్ష సహకారంగా అందించిన ఆర్ అంజయ్య గౌడ్ ను గ్రామ యువకులు ప్రత్యేకంగా శాలువాలు కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు శివకుమార్, బుచ్చిబాబు, రాజు, హాథిరాం, రేష్మా, హని, హైమావతి, రోజ్ మేరీ, విజయ కుమారి, ఉమాదేవి, స్కూల్ విద్యా కమిటీ మాజీ చైర్మన్ మాణెమ్మ, మాజీ చైర్మన్ మాణిక్యం, మాజీ వార్డు మెంబర్ ఆంజనేయులు, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు మణికంఠ, విద్యార్థులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

మాడ్గుల మండలంలో ఘనంగా 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

మాడ్గుల ఆగస్టు 15(నిజం చెపుతాం):78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలలో మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ రాజశేఖర్ రెడ్డి, రక్షకబట నిలయంలో సర్కిల్ ఇన్ స్పెక్టర్ నాగరాజ్ గౌడ్, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ శ్రీనివాస్,ఎంపీడీఓ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి పద్మావతి, విజయ డైరీ కార్యాలయ ఆవరణంలో డైరీ చైర్మన్ బొజ్జ సాయి రెడ్డి, పిఎసిఎస్ కార్యాలయ ఆవరణంలో పిఎసిఎస్ చైర్మన్ సూదిని తిరుమల్ రెడ్డి ఉపాధి హామీ కార్యాలయంలో ఎంపీడీఓ పద్మావతి,మహిళా సమైక్య కార్యాలయంలో మండల సమైక్య మహిళ అధ్యక్షురాలు సైదమ్మ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మోహన్,ఎస్సీ బాలుర వసతి గృహంలో వార్డెన్ జానయ్య, బిసి బాలుర వసతి గృహంలో వార్డెన్ శ్రీనివాస్,పశు వైద్యశాలలో డాక్టర్ శ్రీకర్ రెడ్డి,కస్తూర్బా బాలికల విద్యాలయంలో ప్రధానోపాధ్యాయురాలు రేఖ,ఎస్బిఐ బ్యాంకు ఆవరణలో మేనేజర్ మంజు, కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి విగ్రహ ఆవరణలో మాజీ ఎంపీపీ అన్నెపాక జంగయ్య అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలలో వివిధ ప్రభుత్వ, కార్యాలయాలలో సంబంధిత ప్రభుత్వ అధికారులు మూడు రంగుల జెండాలను ఎగురవేసి దేశం కోసం ప్రాణ త్యాగం చేసి అసువులు బాసిన త్యాగదనులను స్మరించుకుంటు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి గ్రామంలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయలలో,స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో, యువజన సంఘాల ఆధ్వర్యంలో,వ్యాపార సముదాయాలలో,ప్రధాన కూడలిలో మూడు రంగుల జెండాలను ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సూదిని కొండల్ రెడ్డి,మాడ్గుల తాజా మాజీ ఎంపీటీసీ,రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల పోరం ప్రధాన కార్యదర్శి కొత్త పాండు గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ జగ్ పాల్ రెడ్డి, తాజా మాజీ మాడ్గుల ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె)రాములు,రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్,పల్లె జంగయ్య గౌడ్,మాజి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మక్తాల కృష్ణయ్య గౌడ్,ఎమ్మే పరమేష్,ఎమ్మే శ్రీను,గండికోట నర్సింలు,జడల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు షూస్ పంపిణీ చేసిన కాంగ్రెస్ యువ నాయకుడు తలసాని పవన్ కుమార్ రెడ్డి

కేశంపేట ఆగస్టు 15 (నిజం చెపుతాం) కేశంపేట మండల కేంద్రంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉన్న విద్యార్థులకు అందరికీ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా షూస్ డొనేషన్ చేసిన తలసాని పవన్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి యువ నాయకులు పిల్లి అమ్రేష్, శ్యాంసుందర్ రెడ్డి , పోలేము నీ సతీష్ , మంచే పాండు ,బైకని శేఖర్ ,తలసాని ప్రవీణ్ రెడ్డి, శివాజీ మల్లేష్ ,భూపాల్ ,పండు ,సందీప్ ,గణేష్ ,మురళీమోహన్ ,ఉపాధ్యాయులు అప్పారావు మరియు సీతారాం ,అపర్ణ స్వప్న, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

ఘనంగా 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్.

శేరిలింగంపల్లి, 15 ఆగష్టు (నిజాం చెపుతాం) :- ఈరోజు 78 వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని వివేకానంద నగర్ డివిజన్,కూకట్ పల్లి డివిజన్, ఆల్విన్ కాలనీ డివిజన్ , హైదర్ నగర్ డివిజన్ ,మియాపూర్ డివిజన్ , హఫీజ్ పేట్ డివిజన్, మాదాపూర్ డివిజన్, కొండాపూర్ డివిజన్, గచ్చిబౌలి డివిజన్,లింగంపల్లి డివిజన్లలో ఘనంగా నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్.ఈ సందర్భంగా స్వాతంత్ర సమర యోధుల చిత్రపటానికి పూలమాలలు వేసి అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు , అభిమానులు స్థానిక నాయకులు,కాలనీ వాసులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి, 15 ఆగష్టు (నిజాం చెపుతాం) :- శేరిలింగంపల్లి డివిజన్ లోని

పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం 07:30 గంటలకు శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయ ఆవరణలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి గారు, డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్ రెడ్డి గారు తదితర డివిజన్ల కార్పొరేటర్లతో, జిహెచ్ఎంసి అధికారులతో, పురప్రముఖులతో, సీనియర్ నాయకులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం కార్పొరేటర్ వార్డు కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను కార్పొరేటర్ ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం సుదర్శన్ నగర్ కాలనీ, నెహ్రూనగర్ కాలనీ, గోపినగర్ కాలనీ, ఆదర్శనగర్, ఆదర్శ్ నగర్ కమిటీ హాల్, హుడా ట్రేడ్ సెంటర్, మైత్రి హై స్కూల్, తారానగర్, జై హనుమాన్ ఆటో స్టాండ్ రైల్వే అండర్ బ్రిడ్జి, అంబేద్కర్ చౌక్ ఆర్జికే, ఎంపీపీఎస్ సురభి కాలనీ, ప్రశాంతి నగర్, బాపునగర్, హనుమాన్ యూత్ బాపునగర్, ఇందిరానగర్, గచ్చిబౌలి స్ట్రీట్ నం.1, స్ట్రీట్ నం 2, చిన్న అంజయ్య నగర్, ఆయా కాలనీలలో స్థానిక నాయకులతో, ప్రజా ప్రతినిధులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. వివిధ కాలనీలలో రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ తిరంగ పతాకావిష్కరణ చేసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ లోగల పురప్రముఖులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు, వార్డ్ మెంబర్లు, యువ నాయకులు, బస్తీ కమిటీ మెంబర్లు, బూత్ కమిటీ మెంబర్లు, కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘ ప్రతినిధులు, మహిళా నాయకురాలు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

కమ్మ సంఘం మియాపూర్ వారి ఆధ్వర్యంలో చేతన ఫౌండేషన్ వారి సహాయంతో కుట్టు మిషన్లు పంపిణీ

శేరిలింగంపల్లి, 15 ఆగష్టు (నిజాం చెపుతాం) :- మియాపూర్ డివిజన్ ప్రశాంత్ నగర్ లోని కమ్మ సంఘం మియాపూర్ వారి కార్యాలయం లో కుల మతాలకు సంబంధం లేకుండా మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు మరియు ఉచిత కుట్టు శిక్షణ శిబిరం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ చైర్మన్ వెనిగళ్ళ రవికుమార్ మాట్లాడుతూ,పేదరికం లేని సమాజం నిర్మించడమే చేతన ఫౌండేషన్ ముఖ్య లక్ష్యమని.ఆ లక్ష్యంతో చేతన ఫౌండేషన్ ఆరు దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని తెలంగాణలో ఖమ్మం మరియు హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కుట్టు మిషన్ల పంపిణీ,శిక్షణ శిబిరం ఒకటే కాకుండా భవిష్యత్తులో కూడా కమ్మ సంఘం మియాపూర్ వారితో కలిసి సామాజిక మరియు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ చేతన ఫౌండేషన్,కమ్మ సంఘం మియాపూర్ వారు చేపడుతున్న కార్యక్రమాలను కొనియాడారు.కమ్మ సంఘం మియాపూర్ అధ్యక్షులు లీలా ప్రసాద్ మాట్లాడుతూ,తమ అసోసియేషన్ ద్వారా విద్యా,వైద్య,మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని తెలియజేశారు.కమ్మ సంఘం అధ్యక్షుడు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ,కుల మతాలకు అతీతంగా సేవ చేయడమే తమ అసోసియేషన్ ముఖ్య లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.చేతన ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్ ని మరియు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని మియాపూర్ కమ్మ సంఘం అధ్యక్షుడు డి ఎస్ ఆర్ కే ప్రసాద్,కమ్మ సంఘం అధ్యక్షులు లీలా ప్రసాద్,ప్రేమ్ చంద్,వల్లభనేని నత్యనారాయణ,శ్రీరామచంద్రమూర్తి,బొబ్బ సురేష్,రాజేంద్రప్రసాద్,కిలారు ప్రసాద్,గిరి, భవాని,ఉమాదేవి సత్కరించారు.ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ ఇండియా టీం సభ్యులు శ్రీమతి మాధవి,శ్రీమతి యార్లగడ్డ వెంకటరావమ్మ (మణి) పాల్గొన్నారు.

రిటైర్మెంట్ ఆర్మీ జవాన్లకు, రైతులకు సన్మానం చేసిన చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 15 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం నియోజకవర్గ%శీ% పరిధిలోని మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామం ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్ పే యి నర్సరీలో హరిబాబు తోటలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో రిటైర్మెంట్ ఆర్మీ జవాన్లుకు, రైతులకు సన్మానం చేసిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రజలందరికీ 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్మీ జవాన్లు దేశానికి ఎంతో సేవ చేసి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఉద్యోగం చేసిన ఆర్మీ జవాన్లకు ఆయన అభినందనలు తెలిపారు. అలాగే రైతులు వ్యవసాయంలో పోటీపడుతూ దేశానికే అన్నం తినిపిస్తున్న రైతులను అభినందించారు. రైతులకు, ఆర్మీ జవాన్లకు శాలువాతో ఘన సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కుల మతాలకు అతీతంగా జరుపుకునే పండగ ఏదైనా ఒక రోజు ఉందంటే అది స్వతంత్ర దినోత్సవం అని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సోదరులను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకున్నారే తప్ప వారి బాగు కోసం ఎలాంటి పనులు చేయలేదని ఆయన అన్నారు. కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కుల, మతాలను చూడకుండా ప్రతి ఒక్క సామాన్యుడికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా దేశ అభ్యున్నతి కోసం ఏదో ఒక రకంగా కృషి చేయాలని అన్నారు. ఉపాధి హామీ 150 నుండి 300 వరకు పెంచి రైతులను ధనవంతులని చేయడం జరిగిందని అన్నారు. మన యంగ్ ఇతర దేశాలకు ఆదర్శంగా మన ప్రధానమంత్రి పని చేస్తున్నారని ఆయన హర్షం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్, అధ్యక్షులు రవీందర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, బొక్క నరసింహారెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా అధ్యక్షుడు పాపయ్య గౌడ్, అంజయ్య యాదవ్, నిరంజన్ రెడ్డి, మద్ది సుదర్శన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, హరి బాబు, దేశ నాయక్, మాజీ ఎంపిటిసి సుదర్శన్ యాదవ్, నరసింహారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రవీందర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, యాదయ్య గౌడ్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ వార్డ్ మెంబర్లు, రైతులు,బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.ా

ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

పటాన్ చెరు ఆగస్టు15 (నిజం చెపుతాం) గ్రామాలలో గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఇస్నాపూర్ గ్రామంలో శారద స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు జరిగాయి. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, వేషధారణ అందరినీ ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ మాట్లాడుతూ మన స్వాతంత్ర్యం కోసం పోరాడిన అసంఖ్యాక ధైర్యవంతుల కారణంగా ఈ రోజు మనం స్వేచ్ఛగా ఉన్నాము. భగత్ సింగ్, రాణి లక్ష్మీబాయి మరియు సుభాష్ చంద్రబోస్ వంటి వీరులు మన దేశ స్వాతంత్ర కోసం తమ జీవితాలను అంకితం చేశారు. వారి అచంచలమైన సంకల్పం మన దేశానికి సానుకూలంగా సహకరించడానికి మానకు స్ఫూర్తినిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం రోజున.. పాఠశాలకు స్మార్ట్ టీవీ బహుకరణ చేసిన మాజీ సర్పంచ్

చేవెళ్ల, ఆగస్టు 15 (నిజం న్యూస్) : చేవెళ్ల మండల పరిధిలోని దామరగిద్ద గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు స్వాతంత్ర్య దినోత్సవం రోజున పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ఆ గ్రామ మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా పాల్గొని పాఠశాలకు స్మార్ట్ టీవీని బహుకరించారు. ఈ సందర్భంగా మధుసూదన్ గుప్తా మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ విద్యను అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో బహుకరించానన్నారు. పాఠశాలలో బోధన అభ్యసన కార్యక్రమానికి, నిఘా నేత్రాల నిర్వహణకు ఈ స్మార్ట్ టీవీ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. పాఠశాల అభివృద్ధికి తాను మరింత సహకరిస్తానని పాఠశాల టీచర్లకు ఆయన హామీ ఇచ్చారు. పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయులు సంగీత, ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. పాఠశాలకు టీవీని బహుకరించడం అభినందనీయమని వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్టా రంగారెడ్డి, గ్రామస్తులు, యువకులు, ఆయా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ ఆవరణలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన అధ్యక్షులు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 15, (నిజం చెపుతాం):-నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ ఆవిష్కరించారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన జర్నలిస్టులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శేఖర్, ఉపాధ్యక్షులు గోవిందరాజు, ఆర్గనైజర్ సెక్రెటరీ మండే మోహన్, సందీప్, రవిబాబు, సదానందం, రవికుమార్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జెండా ఎగురవేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు

చేవెళ్ల, ఆగస్టు 15 (నిజం న్యూస్) : చేవెళ్ల మండల కేంద్రంతో పాటు, మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ఎగురవేసిన మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. గురువారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల ముందు, పోలీసు స్టేషన్, రాజకీయ పార్టీల కార్యాలయాలు, ఆసుపత్రులు, యువజన సంఘాలు, అంగన్వాడీ కేంద్రాలు తదితర కార్యాలయాలపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి జనగణమన గీతాన్ని ఆలపించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఆర్డీవో కార్యాలయంపై ఆర్డీవో సాయిరాం, ఏసీపీ కార్యాలయంపై ఏసీపీ కిషన్, తహశీల్దార్ కార్యాలయంపై తహశీల్దార్ కృష్ణయ్య, మండల ప్రజా పరిషత్ కార్యాలయంపై ఎంపీడీవో హిమబిందు, చేవెళ్ల పీఎసీఎస్ కార్యాలయం ముందు ఆ పీఎసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పీఎసీఎస్ కార్యాలయం ముందు ఆ పీఎసీఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి, మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, సర్పంచుల పదవి కాలం ముగిసినందున మండలంలోని ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల ముందు ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిధిలోని గ్రామ గ్రామాన స్వాతంత్ర్య దినోత్సవ సంబురాలు అంబరాన్నంటాయి. పంచాయతీ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఆశావహులు వారి అనుచర వర్గాలు అన్ని గ్రామాలలోని జాతీయ పతాకావిష్కరణలో ఉల్లాసంగా పాల్గొన్నారు. అలాగే గ్రామ గ్రామన ప్రభుత్వ పాఠశాలలల్లో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మహనీయుల అడుగుజాడల్లో నడిచినప్పుడే వారికి నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందన్నారు. ప్రతి ఒక్కరు మహనీయులను స్మరించుకోవాలన్నారు.

ఘనంగా 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ సంబరాలు లో పాల్గొని ఘనంగా జెండా పండుగ జరుపుకున్న సందర్భంగా మొదటగా తిరుమల హిల్స్ లో తిరుమల మహేష్ గారు జరిపిన జెండా పండుగ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అక్కడ గౌరవ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు, తిరుమల మహేష్ గారు జెండా ఎగరవేశారు. తరువాత 30వ వార్డులోని ఐజయ్యనగర్ కాలనీ ప్రాథమిక పాఠశాల లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎగురవేసిన జండా కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. అక్కడ చిన్నారులకు పాఠశాల టీచర్లు, వార్డ్ మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ విద్యార్థి విద్యార్థినిలకు స్వీట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే గారు, తిరుమల హిల్స్ అధినేత తిరుమల మహేష్, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, మాజీ ఎంపీపీ కురుమయ్య, ధనలక్ష్మి, సత్యారెడ్డి, రహీం, కౌన్సిలర్స్, ఉమ్మల్ల రాములు తదితరులు పాల్గొన్నారు. 30 వ వార్డు పాఠశాలలో హెచ్ ఎం టీచర్స్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 కొత్తకోట

పట్టణం చత్రపతి శివాజీ విగ్రహం దగ్గర జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించిన హిందూ వాహిని కార్యకర్తలు ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, పట్టణ యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 15 78 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మెంటపల్లి గ్రామంలో గ్రామస్తులు, హనుమాన్ యూత్ అసోసియేషన్, అంబేద్కర్ ఇస్ అసోసియేషన్ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన పతాకావిష్కరణ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొని జండా ఆవిష్కరించి యువతను ఉద్దేశించి ప్రసంగించిన మెంటపల్లి మాజీ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి. భవిష్యత్తు లో భారత దేశంలో యువత, మహిళలు ప్రధానోపాత్ర పోషించాల్సిన అవసరము ఆవశ్యకత ఉన్నదని దానికి గాను కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్న అంశాల్లో విద్యా ,వైద్యం మరియు ఉద్యోగ కల్పన , రక్షణ , ఉత్పత్తి, నిర్మాణ రంగాల్లో వీరికి ప్రాధాన్యత కల్పించే విధంగా మొన్నటి బడ్జెట్లో ప్రాధాన్యతను ఇచ్చి నిధులు ఏర్పాటు చేయడం జరిగిందని, భారతదేశం అభివృద్ధి చెందిన దేశాలకు అతి సమీపంలో ఐదవ స్థానంలో ప్రస్తుతం ఉందని దీని ఘనత నేటి ప్రధాని మోదీ గారిదని గ్రామస్తులకు యువతకు సూచించడం జరిగింది. యువత రాజకీయాలకు రావాలని గ్రామీణ అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించాలని దానికి అనుగుణంగా స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఉప సర్పంచ్ గ్రామంలోని వివిధ పార్టీల ముఖ్య నాయకులు ఉపాధ్యాయులు పంచాయతీ సెక్రెటరీ మొదలైన వారు పాల్గొనడం జరిగింది.

స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి

- పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ సెట్కార్

సంగారెడ్డి నారాయణ ఖేడ్ ఆగస్టు 15(నిజం చెపుతాం))నారాయణఖేడ్ పట్టణం లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జహీరాబాద్ ఎంపీ లి సురేష్ కుమార్ శెట్కార్‌లి తో కలిసి పాల్గొన్న శాసనసభ్యులు లి డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డిలి పట్టణం లోని తహసీల్దార్ మైదానం లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.. వివిధ పాఠశాల ల విద్యార్థులు నిర్వహించిన కావాతులో గౌరవ వందనం అందుకున్నారు అనంతరం పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సంస్కృతి క ప్రదర్శనను విక్షించారు. అనంతరం మాట్లాడుతూ ఎంతో మంది త్యాగ ధనుల కారణంగా మనకి ఈ స్వాతంత్రం వచ్చిందని వారిని స్ఫూర్తి గా తీసుకోని ముందుకు సాగాలని అన్నారు..సమరయోధుల అడుగు జాడల్లో నడిస్తే ఎంత కష్టం వచ్చిన చివరికి విజయం వరిస్తుందని అన్నారు. కార్యక్రమం లో శాసనసభ్యులతో పాటు, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ ,మాజీ ఎం ఎల్ సి రాములు నాయక్. ఆర్. డి. ఒ అశోక చక్రవర్తి. ఎం ఆర్ ఒ భాస్కర్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, వైస్ చైర్మన్ ధారం శంకర్ సెట్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాకేష్ శెట్కార్, కౌన్సిలర్లు, నియోజకవర్గ,మండల మరియు గ్రామ స్థాయి నాయాకులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15,(నిజం న్యూస్)స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో వేడుకలకు ముఖ్యఅతిథిగా ఏసిపి చక్రపాణి, ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి, ఉప్పల్ డి ఐ మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ జెండాను ఆవిష్కరించి ఉప్పల్ జర్నలిస్టులకు శు భాకాంక్షలు తెలియజేశారు,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 15(నిజం న్యూస్) 78వ

స్వాతంత్ర దినోత్సవ సంబరాలు ఉప్పల్ డివిజన్ రాఘవేంద్ర కాలనీ లో వైభవంగా జరిగాయి, ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ నందమూరి రజిత పరమేశ్వర్ రెడ్డి హాజరై జెండా ఎగురవేసి ప్రజలకు శు భాకాంక్షలు తెలియజేశారు, అనంతరం రాఘవేంద్ర కాలనీ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ బంధారం రాజ్ కుమార్ గౌడ్, జనరల్ సెక్రెటరీ నూకల ప్రభాకర్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు,

భారీ జాతీయ జెండాతో ఇస్నాపూర్ లోర్యాలీ

పటాన్ చెరు ఆగస్టు 15 (నిజం చెబుతాం) సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామ యువత భారీ జాతీయ జెండాతో గ్రామంలోని ప్రధాన కూడలి, పురవీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించారు. గురువారం 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా యువకులు సుమారు 300 మీటర్ల భారీ జాతీయ జెండాతో తీసిన ర్యాలీ గ్రామస్తులను ఆకట్టుకుంది ఈ సందర్భంగా భారతమాత, స్వతంత్ర సమరయోధుల కు జై జై లు కొడుతూ ర్యాలీ ఆసాంతం కోలాహలంగా సాగింది.

ఊరుకొండ మండలంలో ఘనంగా 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

ఊర్కొండ న్యూస్ 15 నిజం చెబుదాం నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్. మండల తాసిల్దార్ కార్యాలయం. పోలీస్ స్టేషన్. గ్రామ సహకార సంఘం. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో. నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహ ఆవరణలో నవభారతి అసోసియేషన్. వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో. సంఘాలలో. జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. 78 స్వతంత్ర దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉర్కొండ మండల ప్రజలు. మండలం సంబంధించిన అధికారులు. వివిధ పార్టీల సంబంధించి నాయకులు పాల్గొని .78 స్వతంత్ర దినోత్సవం వేడుకలు విజయవంతం చేశారు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 15, (నిజం చెపుతాం):-

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, ఆర్ భూపతి రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ అధికారులు పాల్గొన్నారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 15, (నిజం చెపుతాం):-నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో గురువారం నిర్వహించబోయే స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను బుధవారం నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మంద మకరంద్ పరిశీలించారు. జాతీయ పతాక గద్దెతో పాటు వేదికకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. శకటాల ప్రదర్శన, విద్యార్థుల విన్యాసాలకు సంబంధించి గ్రౌండ్లో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు.

మహనీయుల త్యాగాల మరిచిపోవద్దు - మానాల మోహన్ రెడ్డి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 15, (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను మర్చిపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేశవేణు భక్తవత్సలం, ముప్ప గంగారెడ్డి, శేఖర్ గౌడ్, మీసాల సుధాకర్ రావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వీధి కుక్కలతో భయం..భయం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 15, (నిజం చెపుతాం):- నిజామాబాద్ మరియు నిజామాబాద్ జిల్లా నియోజకవర్గంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. గ్రామాలలోని వీధులలో కుక్కలు గుంపులుగా తిరుగుతూ స్వైర విహారం చేస్తున్నాయి. కుక్కల బెడద కారణంగా ఇంటి నుంచి బయటకు రావడానికి వృద్ధులు, పిల్లలు భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు...

చర్ల ఆగస్టు 15(నిజం న్యూస్) మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో నూ పాఠశాలల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ ఎం శ్రీనివాస్. పోలీస్ స్టేషన్లో సీఐ రాజు వర్మ. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఈదయ్య. విద్యుత్ శాఖ ఏఈ యోహాన్. అటవీశాఖ.రేంజర్. పంచాయతీలలో కార్యదర్శులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నరేంద్ర. ప్రైవేటు పాఠశాలలోఉపాధ్యాయులు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసీసి సభ్యులునల్లపు దుర్గాప్రసాద్.బిఆర్ఎస్. సిపిఎం.సిపిఐ. గ్రంథాలయంలోనూ గ్రంథ పాలకులు జాతీయ జెండాను ఎగరవేసారు స్థానిక విద్యానికేతన్ విద్యార్థులు వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి వందేమాతరం నినాదాలతో పాఠశాలలు మారుమొగాయి..

భద్రాచలం ఆగస్టు 15 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ పరిధిలోని స్కూల్లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని, అనంతరం గ్రామపంచాయతీ లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొనడం జరిగింది. అనంతరం ప్రభుత్వం వారి ఉత్తర్వుల మేరకు ఈరోజు స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకోవడం కోసం ప్రత్యేకంగా గ్రామసభను నిర్వహించగా ఆ గ్రామసభలో మాట్లాడుతూ,

మనుషులు పుడతారు చనిపోతారు కానీ కొందరు మాత్రమే చరిత్రలో నిలిచిపోతారు, అలాంటి వారిలో మన తెలుగు వారు కూడా ఉన్నారు. స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడైన యోధుల గురించి స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మనం ఒకసారి స్మరించుకోవాలని తెలిపారు. బ్రిటిష్ పాలన నుంచి, వారి అరాచకత్వం అమానుషం నుంచి విముక్తి లభించిన రోజు, వ్యాపారం పేరుతో మన దేశానికి వచ్చి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, మనల్ని బానిసలుగా చేసి మనపై పెత్తరంచేలాయించారు. 200 సంవత్సరాలు బ్రిటిష్ పాలనలో ప్రజలందరూ ఎన్నో కష్టాలు పడ్డారు. బ్రిటిష్ పాలెం నుంచి ప్రజలను విజ్ఞప్తి చేయడం కోసం ఎంతమంది కృషి చేశారు. గాంధీజీ, జవహర్లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, బాలగంగాధర్ తిలక్, ఝాన్సీ లక్ష్మీబాయి, దుర్గాబాయి దేశము, అల్లూరి సీతారామరాజు, టంగుటూరి ప్రకాశం మొదలైన వారు ఎంతో మంది ఉన్నారు. వీరందరూ కూడా ఒక్కొక్కళ్ళు ఒక్కొక్క రకంగా బ్రిటిష్ వారి మీద తిరుగుబాటు చేసి స్వాతంత్ర్య సాధన కోసం కృషి చేసి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా స్వాతంత్రాన్ని మనకు సంపాదించి పెట్టారు అని తెలిపారు. అనంతరం గుండాల కాలనీలోని పెనపల్లి హైస్కూల్లో కూడా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, గుండి సీతాలక్ష్మి, ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, వార్డు మెంబర్లు, రాజకీయ నాయకులు, స్కూల్ హెడ్మాస్టర్లు, స్కూల్ స్టాఫ్, సచివాలయ స్టాపు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రజలుఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

భద్రాచలం ఆగస్టు 15 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సారపాక బ్రిలియంట్ హై స్కూల్ జూనియర్ కాలేజ్ వారి ఆధ్వర్యంలో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు దీనిలో భాగంగా విద్యార్థులు దేశం పట్ల భక్తి భావన తో తిరంగా పతాకాలను చేతపట్టి సారపాక పట్టణ వీధుల లో జాతీయ నినాదాలతో స్వాతంత్ర్య సమర యోధుల వేష ధారణ లతో ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా సారపాక ప్రధాన

కూడలి వద్ద విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు అందరినీ అలరించాయి. ప్రజలు విద్యార్థులు జాతీయ నినాదాలతో హోరెత్తించారు తదనంతరం జరిగిన జెండా వందన కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బి ఎన్ ఆర్ జాతీయ నాయకుల చిత్ర పటానికి పూల మాల వేసి జాతీయ పతాకావిష్కరణ గావించారు ఈ సందర్భంగా బి ఎన్ ఆర్ మాట్లాడుతూ దేశం అల్లకల్లోల పరిస్థితి కి కారణం దేశంలో సమైఖ్య భావన లేకపోవడమే కనుక విద్యార్థులలో దేశం పట్ల భక్తి భావన పెంపొందించడం వారినీ దేశాభివృద్ధి దిశ గా నడపడం ముఖ్య వుద్దేశంఅనివ్యాఖ్యానించారు.ప్రతిఒక్కరూ ఒకరికొకరు సహాయసహకారాలు అందించుకోగలిగితే దేశం సస్యశ్యామలం గా సుభిక్షంగా వుంటుంది కనుక దేశం యొక్క అభివృద్ధి మనందరి బాధ్యత అని తెలియజేశారు.

భద్రాచలం ఆగస్టు 15 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలో కె కె ఫంక్షన్ హాల్ ప్రక్కన బైక్ మెకానిక్ యూనియన్ వారు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.పాల్గొని జెండా ఆవిష్కరణచేసారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు కొండిశెట్టి కృష్ణమూర్తి, రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, రజనీకాంత్, అరికెల తిరుపతిరావు, పుల్లగిరి నాగేంద్ర, బైక్ మెకానిక్ అధ్యక్షులు ఆకుల ప్రదీప్, భాను, రెడ్డి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం ఆగస్టు 15 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి

కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఇండస్ట్రియల్ ఏరియా మహాత్మా గాంధీ విగ్రహం నందు 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొండిశెట్టి కృష్ణమూర్తి,రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, రత్నం రజీనికాంత్, చింతాడి చిట్టిబాబు, ఇండస్ట్రీ ఏరియా వారు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య

- పొదెం వీరయ్యఘన స్వాగతం పలికిన జిల్లా ప్రభుత్వ అధికార యంత్రాంగం
- పేదల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ అధ్యాయం :పొదెం వీరయ్య

భద్రాచలం ఆగస్టు 15 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరేడ్ గ్రౌండ్ లో పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ప్రభుత్వ అధికారుల లాంఛనంతో పొదెం వీరయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య.మాట్లాడుతూ భారత జాతీయ ఉద్యమం సాగిన తీరుతెన్నును వివరించారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన జాతీయ నాయకులకు ఆయన నివాళులర్పించారు. జాతీయ ఉద్యమ లక్ష్యాలను గుర్తు చేశారు. పలనాడు భారత జాతీయ ఉద్యమంలో కాంగ్రెస్ నిర్వహించిన పాత్రను పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. ఇందులో భాగంగా అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా.కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.

కార్మికుల సమ్మె ఎఫెక్ట్

- ప్రభుత్వ ఆసుపత్రిలో పడకేసిన పారిశుద్ధ్యం
- ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యానికి వస్తే కొత్త రోగాలు.
- కార్మికుల సమస్యలను పరిష్కరించి ప్రజారోగ్యాన్ని కాపాడాలి
- సిఐటియు కన్వీనర్ ఎం బి నర్సారెడ్డి

భద్రాచలం ఆగస్టు 15 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచల పట్టణంలోఇప్పటికే పూర్తిస్థాయిలో వైద్యులు వైద్య సిబ్బంది లేక ఆపసోపాలు పడుతున్న ప్రభుత్వ వైద్యంపై కార్మికుల సమ్మె మరింత ప్రభావాన్ని చూపిస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వాల్సిన నాలుగు నెలల వేతనాలు చెల్లించకుండా నిరంకుశంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ తీరును వ్యతిరేకిస్తూ గత మూడు రోజులు నుండి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికులు సమ్మె బాట పట్టిన విషయం తెలిసిందే. రెండు రోజులకే పారిశుద్ధ్య కార్మికులు సమ్మె చేస్తే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని ప్రతి వార్డులో ఆసుపత్రి మెడికల్ వ్యర్థాలతో కంపు కొడుతుంది. ఇప్పటికే ఏజెన్సీ వ్యాప్తంగా విషజ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యం కోసం వస్తున్న రోగులకు ఆసుపత్రి వ్యర్థాలతో కొత్త రోగాలు అంటుకుంటాయని ఆందోళన చెందుతున్నారు. ఆస్పత్రి ఆవరణ మొత్తం వ్యర్థాలతో దుర్వాసనలు వెదజల్లడంతో పాటు దోమలు సైర వ్యవహారం చేస్తున్నడంతో రోగులతో వచ్చిన సహాయకులు సైతం అనారోగ్య బారిన పడుతున్నారని ఆందోళన చెందుతున్నారు. ఆస్పత్రిలో పనిచేస్తే పారిశుద్ధ్య పేషంట్ కేర్ సెక్యూరిటీ తదితర డిపార్ట్మెంట్లలో కాంట్రాక్టర్ పద్ధతిలో పనిచేసే సుమారు 100 మంది పైచిలుకు కార్మికులు ఒకేసారి సమ్మె బాట పట్టడంతో తలెత్తిన పారిశుద్ధ్య సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఉన్న రోగానికి వైద్యమేమో గాని కొత్త రోగాలు వచ్చే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి కొత్త కాంట్రాక్టర్ వచ్చిన నాటి నుండి వేతనాలు చెల్లించే దాంట్లో గతంలో కూడా అనేకసార్లు ఇదే వైఖరిని అవలంబిస్తే కార్మికుల సమ్మె బాట పట్టిన విషయం తెలిసిందే. కార్మికులు వేతనల కోసం సమ్మె కి దిగిన ప్రతి సందర్భంలో అరకొర వేతనాలు చెల్లించి తాత్కాలికంగా కార్మికులను శాంతింప చేస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారాన్ని చూపటం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే నాలుగు నెలల నుండి వేతనాలు చెల్లించడం లేదని మెరుపు సమ్మెలోకి దిగిన కార్మికులు ఈ దఫా కాంట్రాక్టర్ నుండి శాశ్వత పరిష్కారం చూపిస్తే తప్ప సమ్మె విరమించేది లేదని స్పష్టం చేస్తున్నారు.కార్మికుల సమస్యలు పరిష్కరించి ప్రజారోగ్యం కాపాడాలిఎం. బి నర్సారెడ్డి సిఐటియు కన్వీనర్.ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల పట్ల కాంట్రాక్టర్ అవలంబిస్తున్న నిరంకుశ వైఖరి ఫలితంగానే ప్రభుత్వాసుపత్రికి ఈ పరిస్థితి ఏర్పడింది. నాలుగు నెలలుగా కార్మికులకు వేతనాలు చెల్లించకుండా కాంట్రాక్టర్ కార్మికుల సమ్మెకు కారణం అయ్యారు. ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి ఇటువంటి పరిస్థితి రావడానికి కార్మికులైన కాంట్రాక్టర్ పై అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలి. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి. లేనిపక్షంలో పారిశుద్ధ్య పనులునిలిచిపోవడంతో తలెత్తే సమస్యలకు అధికారుల బాధ్యత వహించాల్సి ఉంటుంది. కార్మికుల వేతనాల బకాయిల విషయం స్థానిక శాసనసభ్యులకు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తో పాటు డిసిహెచ్ దృష్టికి కూడా తీసుకెళ్లిన ఫలితం లేకపోవడంతోనే ప్రత్యన్యం లేక కార్మికులు సమ్మె బాట పట్టారు. ఆసుపత్రిలో తలెత్తిన పారిశుద్ధ్య సమస్యలను ఆసుపత్రిసుబ్రమణ్యం వెంటనే ఉన్నతాధికారులు స్థానిక ప్రజాప్రతిని దృష్టికి తీసుకువెళ్లి కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింప చేయాలి లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో పోరాటని మరింతగా ఉధృతం చేస్తాం.

మహాత్ముల త్యాగాల ఫలితమే స్వతంత్ర దినోత్సవ వేడుకలు - ఐటీడీఏ పిఓబి రాహుల్

భద్రాచలం ఆగస్టు 15 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారత స్వాతంత్ర పోరాటంలో దేశ సమగ్రతకు సర్వతో ముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి అసువులు బాసిన మన జాతిపిత మహాత్మా గాంధీ, పండిత్ జవహర్లాల్ నెహ్రూ లాంటి మహనీయుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యాన్నిసాధించుకున్నామని, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.గురువారం నాడు 78వ భారత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలోని ఆవరణలో యూనిట్ అధికారుల సమక్షంలో పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి, జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులకు, విద్యార్థిని, విద్యార్థులకు 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలుపుతూ,ఆయన మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, దేశభక్తులందరికీ అలాగే స్వేచ్ఛకై తిరుగుబాటు చేసిన త్యాగధనులు అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ వంటి వారు మనకు ఆదర్శప్రాయంగా ఉండాలని, అలాగే మహనీయుల ఆశయాలు, త్యాగాల స్ఫూర్తితో ప్రపంచ దేశాలకు మన సంస్కృతి సాంప్రదాయాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని, వేల సంవత్సరాల చారిత్రిక సంస్కృతిక వైభవంతో భిన్నత్వంలో ఏకత్వానికి ప్రత్యేకంగా నిలిచి సామరస్య సమానమే మౌలిక లక్షణాలతో పయనిస్తున్న మన దేశ చరిత్రలో ఇది ఒక మైలు రాయిగా ఉంటుందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలతో జీవిస్తున్న గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆశయంతో విద్యా ,వైద్యం, ఇంజనీరింగ్,వ్యవసాయం, మౌలిక వసతులు, సాగునీరు, త్రాగునీరు, స్వయం ఉపాధి తదితర రంగాలలో గిరిజనుల సంక్షేమానికి మనమందరం తోడ్పాటు అందించి, ముఖ్యంగా గిరిజన విద్యార్థిని విద్యార్థుల విద్యాభివృద్ధికి మరియు ఆదివాసి గిరిజనుల ఆరోగ్య సంరక్షణకు మరియు అభివృద్ధికి అలాగే గిరిజన గ్రామాలలో రోడ్డు సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, చిన్నారులకు బలవర్ధకమైన ఆహారం తో పాటు గర్భిణీలకు బాలామృతం, మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసించే కొండ రెడ్ల కుటుంబాల అభివృద్ధి కోసం, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం కోసం, మారుమూల అటవీ ప్రాంతాల నుంచి అటవీ ఫలాలు సేకరించే గిరిజనుల కోసం, గిరిజన రైతుల అభివృద్ధి కోసం, మనమందరం కలిసికట్టుగా ఉండి వారి సంక్షేమానికి పాటుపడాలని కోరుకుంటూమరి ఒకసారి 78వ భారత స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలుతెలియజేసుకుంటున్నానని ఆయన అన్నారు. అనంతరం వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు, తదుపరి విద్యార్థినీ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, ఐటీడీఏ యూనిట్ అధికారులకు, సిబ్బందికి ప్రశంస పత్రాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ ,ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ ,డిఎంజిసిసి దావూద్ , ఎస్ ఓ /ఏడి అగ్రికల్చర్ భాస్కర్,హెచ్ ఎన్ టిసి ఉదయ్ కుమార్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఏ సి ఎం ఓ రమణయ్య, ఏపీ ఓ పవర్ మునీర్ పాష, ఏటీడీవో అశోక్, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ మరియు వివిధ విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓబి కంపెనీలలో వర్కర్లకు పిఎఫ్ అమలు అధికారులు నిర్ధారణ తనిఖీలు చేయాలి

- ఏరియా ఎస్ ఓ టు జిఎం డి. శ్యామ్ సుందర్ వినతి పత్రం అందజేసిన సామాజిక సేవకుడు కర్నే బాబురావు

భద్రాచలం ఆగస్టు 15 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఓబి కంపెనీలలో వర్కర్లకు పిఎఫ్ అమలు అవుతున్నదా లేదా అనే విషయాన్ని అధికారులు తనిఖీలు నిర్వహించి నిర్ధారణ చేయాలనీ కోరుతూ మణుగూరుకు సంబంధించిన సామాజిక సేవకుడు కర్నే బాబురావు మణుగూరు ఏరియా ఎస్ ఓ టూ జిఎం డి శ్యామ్ సుందర్ వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా పీకే ఓ సి మరియు మణుగూరు ఓసీలలో మట్టి వెలికి తీత పనులు నిర్వహిస్తున్నడి ఐ ఎం పి ఎల్ 1,2 మరియు మహాలక్ష్మి ఓబి కంపెనీలలో స్థానికులు మరియు స్థానికేతర్లు సుమారు 1300 మందికి పైగా ఓబీ వర్కర్లు పనిచేస్తున్నారనీ. వీరికి భారత కార్మిక చట్టాల నిబంధనల ప్రకారం బొగ్గు గని కార్మికుల భవిష్య నిధి (సి ఎం పి ఎఫ్) లేదా ఎంప్లాయ్ ప్రావిడెంట్ ఫండ్ (ఈ పీఎఫ్) ఏదో ఒకటి అమలు చేయాల్సి ఉందనీ గోదావరి ఖని మరియు కొత్తగూడెం ఓసి గనులలో పనిచేస్తున్న ఓబీ కంపెనీలలో కుంభకోణం జరిగిందని పిఎఫ్ జమ విషయంలో ఓబి వర్కర్లకు తీరని అన్యాయం జరిగిందని పత్రికల్లో వార్తలు వస్తున్నాయనీ ఈ సమయంలో మణుగూరులో పనిచేస్తున్న ఓబీ కంపెనీలలో కూడా ఓబీ వర్కర్లకు పిఎఫ్ అమలవుతోందా లేదా అనే విషయాన్ని ఏరియా సింగరేణి యాజమాన్యం తనిఖీ ద్వారా నిర్ధారించాల్సిందిగా ఆ లేఖలో కోరినట్లు తెలిపారు.

రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

భద్రాచలం ఆగస్టు 15 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి. సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:స్థానిక సెయింట్ పాల్స్ స్కూల్ నందు రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో దార బాలాజీ రావు అధ్యక్షతన స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గా మొక్కలు నాటడం జరిగింది.రోటరీ క్లబ్ ఎప్పుడు పర్యావరణ పరిరక్షణ తమ వ వంతు ప్రయత్నం చేస్తుంది అని దాని లోని భాగం గా మొక్కలు నాటటము జరిగింది అని బాలాజీ చెప్పటం జరిగింది కార్యక్రమాలలో ప్రోగ్రాం చైర్మన్ పాస్ట్ ప్రెసిడెంట్ అబ్రహం,సెక్రటరీవిద్యాసాగర్,కోశాధికారి శ్రీనివాస్,పాస్ట్ ప్రెసిడెంట్స్ యశోద రాంబాబు ,రఫీ, మధు అజయ్ కుమార్, వసంతరావు సభ్యులు చలపతి,వైస్ ప్రెసిడెంట్ అజీమ్ పాషా,శేషుకుమార్, కొత్త రామకృష్ణ,భద్రం,సీతా రామరాజు రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

పత్రికా రంగంలో ప్రత్యేక శైలిని చాటిన రాళ్ల బండి శ్రీనివాస్

- సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు
- ఘనంగా రాళ్ల బండి శ్రీనివాస్ ఐదో వర్ధంతి

భద్రాచలం ఆగస్టు 15 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పత్రికా రంగంలో విశ్లేషణాత్మక కథనాలు రాసి ప్రతి ఒక్కరిని ఆలోచింపజేస్తూ పత్రికా రంగంలో ఒక ప్రత్యేక శైలిని రాళ్ల బండి శ్రీనివాస్ తనసొంతంచేసుకున్నారని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం సీనియర్ పాత్రికేయులు రాళ్ల బండి శ్రీనివాస్ ఐదో వర్ధంతి సందర్భంగా స్థానిక చంద్రరావు భవనం వద్ద శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలువేసినివాళులర్పించారు.ఈ సందర్భంగా మచ్చ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో సుదీర్ఘ కాలం పాటు పాత్రికేయుడిగా కొనసాగిన రాళ్ల బండి శ్రీనివాస్ ఆదివాసీ సమస్యలను వెలికి తీసి ఆలోచింపచేసే కథనాలను రాశారని గుర్తు చేశారు. ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను లోతుగా అధ్యయనం చేసి శ్రీనివాస రాసిన కథనాలతో అధికారులు వెంటనే స్పందించే వారిని గుర్తు చేశారు.ఎటువంటి రాజకీయ ఒత్తిడిలకు తలంగకుండా ప్రలోభాలకు గురికాకుండా నమ్ముకున్న సిద్ధాంతం కట్టుబడి ప్రజా సమస్యలే అక్షరాలుగా రాళ్ల బండి శ్రీనివాస్ జీవిచ్చినంత కాలం తనకలంతోసమాజాన్నిమేలుకొలిపారని అటువంటి శ్రీనివాస్ లేని లోటు ఎవరు తీర్చలేరని మచ్చ అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి అధ్యక్షత వహించగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పాత్రికేయులు సతీష్ బాబు సంతోష్ కుమార్ కిరణ్ రెడ్డి పార్టీ నాయకులు మురళీకృష్ణ రవి తదితరులు పాల్గొని శ్రీనివాస చిత్రపటానికి నివాళులర్పించారు.

ఉత్తమ అవార్డు గ్రహీత ఎంపీడీవో.బి ఈదయ్య

చర్ల ఆగస్టు 15 (నిజం న్యూస్) 2023 24. సంవత్సరం కురిసిన అధిక వర్షాలకు ప్రజలు రోగాల బారిన పడకుండా మండలంలో 26 పంచాయతీల్లో పరిసరాలు పారిశుద్యం పై దృష్టి సారించి ప్రజలకు అంటూ వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టడంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్. అదనపు కలెక్టర్ కలెక్టర్ చేతుల మీదుగా 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో ఎంపీడీవో.బి ఈదయ్య ఉత్తమ అవార్డు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉత్తమ అవార్డు ప్రజల సహకారంతోనే అవార్డు కావడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన మండల ప్రజా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు